అనంతపురం/శ్రీ సత్యసాయి వార్త

తెలుగు జాతీయ దినపత్రిక

శుక్రవారం 16 ఫిబ్రవరి 2024 పేజీలు : 04

కదిరి అధికార పార్టీలో కోల్డ్ వార్

గాండ్లపెంట ఎంపిడిఓ కార్యాలయంలో మాట్లాడుతున్న వైకాపా నియోజకవర్గ ఇన్‌చార్జ్ మగ్బుల్ అహ్మద్

తలుపుల మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతున్న మగ్బుల్ అహ్మద్

- పలు మండలాల్లో నిర్వహించిన సమావేశాలకు డుమ్మా..!
- గాండ్లపెంట ఎంపిడిఓ కార్యాలయంలో వైసీపీ సమావేశం
- నియంత్రించాల్సిన అధికారులు మౌనం
- తలుపులలో ఎంపిపి, సర్పంచు గైర్హాజరు
- తలుపులలో వర్గ పోరుకు ఆ చోటా నాయకుడే కారణం
- సమావేశానికి హాజరయ్యేందుకు ఎంపిపి ప్రయత్నించినా అడ్డు తగిలిన ఉప సర్పంచు
- తలుపులలో వైకాపాకు గట్టి ఎదురు దెబ్బ
- సమన్వయ సమావేశం రోజునే టిడిపిలోకి భారీగా చేరికలు

కదిరి టౌన్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

విస్తృత స్థాయి సమావేశాలతో ప్రజల్లోకి వెళ్లాలని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పార్టీ శ్రేణులకు దిశ నిర్దేశం చేస్తున్నారు. కదిరి నియోజకవర్గంలో మాత్రం అధికార పార్టీలో కోల్డ్ వార్ చాపకింద నీరులా విస్తరిస్తోంది. ఇదే అదునుగా భావిస్తున్న ప్రతిపక్ష పార్టీల నాయకులు ఎత్తులకు పై ఎత్తులు వేస్తూ, వైసీపీ పట్ల ప్రజలకు ఉన్న వ్యతిరేకతను తమకు అనుకూలంగా మల్చుకునే పనిలో నిమగ్నమయ్యారు. మరోవైపు అసమ్మతి నాయకులను పార్లీఓకి ఆహ్వానిస్తున్నారు. ఇప్పటికే నియోజకవర్గ వ్యాప్తంగా పెద్ద ఎత్తున అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలోకి వలస బాట పడుతున్నారు. కొంత మంది ఎమ్మెల్యే డాక్టర్ పివి.సిద్దారెడ్డి వర్గీయులు ఎటూ వెళ్లలేక తటస్థంగా ఉన్నారు. నియోజకవర్గంలో సమన్వయ కర్త కలుపుకోవాలని ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ కొందరు అత్యుత్సాహ నాయకుల తీరుతో అధికార పార్టీలోని నాయకులు సహకరించడం లేదన్న ఆరోపణలు లేకపోలేదు. తలుపుల మండలంలో ఓ చోటా నాయకుడి అత్యుత్సాహం ప్రదర్శిస్తుండటంతో ఇప్పటికే పలువురు అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు పార్టీ మారాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రశ్నించే వారిపై ఎదురు దాడులకు పాల్పడుతున్న ఘటనలు కోకొల్లలు. తలుపుల మండలంలో వైకాపా బలంగా ఉన్నప్పటికీ ఒకరిద్దరు వ్యవహరిస్తున్న తీరుపట్ల పార్టీకి దూరం కావాల ఇసన దుస్థితి నెలకొందని, ఆ పార్టీ నాయకులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గురువారం తలుపుల మండల కేంద్రంలో నిర్వహించిన విస్తృత స్థాయి సమావే శానికి ఎంపిపి రఫి నాయక్‌తోపాటు సర్పంచు గైర్హాజరయ్యారు. నియోజకవర్గ సమన్వ య కర్త మగ్బుల్ నుంచి ఆహ్వానం అందినప్పటికీ ఉప సర్పంచు నిర్వాకంతో సమావేశానికి ఎంపిపి హాజరు కాలేక పోయారని చర్చ విస్తృతంగా నడుస్తోంది. పార్టీకి ఎంపిపికి విదేయుడిగా ఉ న్నప్పటికీ ఆ ఉప సర్పంచు అ క్రమాలకు ఎక్కడ అడ్డు తగులుతారో అన్న ఉద్దేశ్యంతో ముందస్తు పక్కాప్రణాళికతో ఎంపిపి రఫినాయక్ సమావేశా నికి హాజరు కాకుండా జాగ్రత్త పడ్డారు. మరికొన్ని గ్రామాల నుంచి అధికార పార్టీ నాయకులు సమావేశానికి దూరంగా ఉన్నారు. నల్లచెరువు మండలంలో నిర్వహించిన విస్తృత స్థాయి సమావేశంలో కూడా ఎంపిపి రమణారెడ్డితోపాటు పలువురు సర్పంచులు హాజరు కాలేదు. దీంతో వర్గపోరు మరింత స్థాయిలో ఉందని మండల వ్యాప్తంగా విస్తృతంగా చర్చ నడుస్తోంది. తనలక్ష్య ఎన్‌పి కుంట, క దిరి రూరల్ మండలంతోపాటు మున్సిపాలిటీలో కూడా ఇదే పరిస్థితి నెలకొందని, పలువురు తెలుపుతున్నారు. ఇదిలా ఉండగా వైసీపీ నాయకులు ప్రభుత్వ కార్యాలయాల్లో సమావేశాలు ఏర్పాటు చేయడం పట్ల తీవ్ర విమర్శలకు తావిస్తోంది. గాండ్లపెంట, ఎంపిడిఓ కార్యాలయంలో గురువారం వైసీపీ నాయకులు సమావేశం ఏర్పాటు చేయడం పట్ల సోషియల్ మీడియా వేదికగా తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ అధికార పార్టీలో వర్గ పోరు ఎన్నికల సమయంలో తగ్గుతుందా.. అలాగే కొనసాగుతుందా.. అని వేచి చూడాల్సిందే.

ఎంపిడిఓ కార్యాలయంలో వైసీపీ సమావేశం : వైసీపీ కార్యకర్తల సమావేశంలో గాండ్లపెంట ఎంపిడిఓ కార్యాలయంలో గురువారం ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మగ్బుల్ అహ్మద్ నిర్వహించడం పట్ల విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ సమావేశానికి మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు కూడా హాజరయ్యారు. ఈ నెల 18న రాప్తాడులో సీఎం సిద్ధం సభ కార్యక్రమాన్ని బలోపేతం చేసేందుకు దిశ నిర్దేశం చేశారు. పని దినాలలో సమావేశం ఎలా ఏర్పాటు చేశారని పలువురు ఆరోపించారు. అయితే ప్రభుత్వ కార్యక్రమంగా పార్టీ సమావేశాన్ని ఎంపిఇఓ కార్యాలయంలో ఎలా నిర్వహిస్తారని ప్రశ్నిస్తున్నారు. దీనిని నియంత్రించాల్సిన అధికారులు పట్టనట్లు వ్యవహరించడం పలు విమర్శలకు తావిస్తోంది. ప్రభుత్వ కార్యాలయాలకు వైసీపీ కార్యాలయాలకు తేడా లేకుండా పోతోందని, పలువురు ఆరోపణలు గుప్పిస్తున్నారు. అధికారులు నియంత్రించక పోవడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. ఏ ప్రభుత్వం ఉన్నా అధికారులు తటస్థంగా ఉండాలని స్థానిక నేతలకు తలొగ్గి ఇలా సమావేశానికి ఇవ్వడం సరికాదని తెలుపుతున్నారు. ఇదే విషయంపై ఎంపిడిఓ శ్రీరాములును వివరణ కోరగా 10:30 గంటలకు కార్యాలయానికి వెళ్తామని ఆ లోపలే సమావేశం ఏర్పాటు చేసుకున్నారని ఈ విషయం తమకు తెలియదన్నారు.

తలుపులలో వన్‌మ్యాన్ షో : తలుపుల అధికార పార్టీలో ఒక నాయకుడు (వార్డుమెంబర్) అత్యుత్సాహంతో మితిమీరిన అహంకారంతో వన్‌మ్యాన్ షోగా వ్యవహరిస్తుండటంతో ఇప్పటికే ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలోకి వలస బాట పట్టారు. చేసిన తప్పులను ఎక్కడ ప్రశ్నిస్తారో బయట పడతారో ఆందోళనకు గురైన ఆ మెంబర్ మండల ప్రజాప్రతినిధులను సైతం లెక్క చేయకుండా దాడులకు పాల్పడ్డారని, ఆ మండలానికి చెందిన పలువురు ఆరోపిస్తున్నారు. గురువారం తలుపుల మండలకేంద్రంలో ఈ నెల 18న రాప్తాడులో సీఎం నిర్వహించే సిద్ధం సభ తదితర అంశాలపై చర్చించేందుకు విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి నియోజకవర్గ సమన్వయ కర్త మగ్బుల్ అహ్మద్‌తోపాటు పలువురు నాయకులు హాజరయ్యారు. ఎంపిపి రఫినాయక్ హాజరు కావాలని ప్రయత్నించినప్పటికీ ఆ నాయకుడు వ్యవహరించిన తీరుతో సమావేశానికి హాజరు కాకుండా దూరంగా ఎంపిపి ఉన్నట్లు తెలుస్తోంది. ఇదే విషయంపై

మిగతా 4 లో...

కార్యకర్తల విషయంలో భువనేశ్వరి చూపిన చొరవ అమోఘం

- కష్టాల్లో ఉన్న వారికి టిడిపి అండగా ఉంటుందని మరోసారి నిరూపించారు
- నారా భువనేశ్వరి జిల్లాపై చూపిన ప్రేమ ఎప్పటికీ మరువలేం
- భువనేశ్వరికి వీడ్కోలు పలికిన సందర్భంగా మాజీ మంత్రి పరిటాల సునీత

అనంతపురం, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త బ్యూరో

టిడిపి అధినేత చంద్రబాబు అక్రమ అరెస్టు నేపథ్యంలో చనిపోయిన కార్యకర్తల కుటుంబాల విషయంలో నారా భువనేశ్వరి చూపిన చొరవ వెలకట్టలేమని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా అనంతపురం జిల్లాలో నారా భువనేశ్వరి పర్యటించగా ఆమె వెంట మాజీ మంత్రి పరిటాల సునీత కూడా పాల్గొన్నారు. చివరి రోజు మడకశిర నియోజకవర్గం, గుడిబండ మ ండలం, దిన్నెహట్టి గ్రామంలో పార్టీ కార్యకర్త జి.ముత్తప్ప భువనేశ్వరి క ఉటుంబాన్ని పరామర్శించారు. చంద్రబాబు అరెస్టును తట్టుకోలేక గత ఏడాది సెప్టెంబర్ 16న ముతప్ప గుండెపోటుతో మరణించారు. వారి కుటుంబాన్ని భువనేశ్వరి పరామర్శించి ధైర్యం చెప్పారు. అలాగేవారికి మూడులక్షల రూపాయలు ఆర్థికసాయంకూడాచేశారు. అనంతరం భువనేశ్వరి తన పర్యటన ముగించుకుని పుట్టపర్తి విమానాశ్రమయం చేరుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా తేదేపా నాయకులతో కలసి పరిటాల సునీత భువనేశ్వరికి వీడ్కోలు పలికారు. మూడు రోజులపాటు జిల్లాలో కార్యకర్తల కోసం పర్యటించడం తమకు ఆనందంగా ఉందని మీరు జిల్లాపై చూపిన చొరవను ఎప్పటికీ మర్చిపోలేమని ఈ సందర్భంగా పరిటాల సునీత అన్నారు. తెలుగుదేశంపార్టీ కార్యకర్తలకు ఎప్పటికీ అండగా ఉంటుందని చెప్పేందుకు భువనేశ్వరి పర్యటన నిదర్శనం అన్నారు. ఇంట్లో కుటుంబ పెద్దలు మరణించి తీవ్ర ఆవేదనతో ఉన్నవారిని పరామర్శించడమే కాకుండా ఆర్థిక సాయం చేయడం ఒక నారా కుటుంబం గొప్పతనాన్ని తెలియజేస్తోందన్నారు. మరీ ముఖ్యంగా చేనేతల విషయంలో భువనేశ్వరి ఇచ్చిన హామీలు, వారిలో ఉత్సాహాన్ని ఇచ్చిందని సునీత అన్నారు.

నారా భువనేశ్వరితో మాజీ మంత్రి పరిటాల సునీత తదితరులు

పిఏబిఆర్ స్కీం వేస్ట్..గొల్లపల్లి ప్రాజెక్ట్ బెస్ట్

– వైసిపి దాడిని తిప్పికొట్టిన టిడిపి కౌన్సిలర్లు

టిడిపి, వైసిపి సభ్యుల వాగ్వాదం దృశ్యం, నీటి సమస్యపై మాట్లాడుతున్న వైస్‌చైర్మన్

హిందూపురం, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

నాటి వైఎస్ఆర్ పాలనలో హిందూపురానికి 650 కోట్లతో తీసుకొచ్చిన పిఏబిఆర్ పథకం వేస్ట్‌గా విఫలమైందని అందుకే గొల్లపల్లి ప్రాజెక్ట్ తేవడంతో బెస్ట్‌గా నిలిచిందని తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్లు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆంధ్రప్రదేశ్‌లోనే నీటి సమస్య అంటే హిందూపురం అనే పేరు వుండేదని అయితే గొల్లపల్లి ప్రాజెక్ట్ ద్వారా ఈ ప్రాంతానికి తాగునీరు తీసుకరావడంతో నీటి సమస్య తీరిపోయిందని మున్సిపల్ కౌన్సిల్ విపక్షనేత డిఇరమేష్‌కుమార్, రాఘవేంద్ర, సతీష్ కుమార్, తదితరులు స్పష్టం చేశారు. గురువారం జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో వైసిపికి చెందిన కౌన్సిలర్లు మాట్లాడుతూ గొల్లపల్లి ప్రాజెక్ట్ హిందూపురం మున్సిపాలిటీకి గుదిబండలా మారిందని ఆరోపణలు చేయడంతో టిడిపి సభ్యులు ప్రతి విమర్శలతో ఎదురు దాడికి దగారు. 2009లో కాంగ్రెస్ పాలనలో హిందూపురానికి 650 కోట్ల వ్యయంతో పిఏబిఆర్ నీటి పథకాన్ని ఇచ్చినప్పటికి నెలకు రెండు మూడు రోజులు కూడా నీళ్లు వచ్చేవి కాదని, నాశిరకం పైపులు వేసి ఆనాటి మీ మాతృ సంస్థ అయిన కాంగ్రెస్ ప్రభుత్వం దోచుకుందని విమర్శించారు. దీంతో 2009 సంవత్సరం నుండి ప్రైవేటు ట్యాంకర్లు, ప్రైవేటులారీలద్వారా లక్షలరూపాయలను మున్సిపాలిటీ డబ్బులు ఖర్చు చేసి నీటని ప్రజలకు అందిస్తామని చెప్పి అప్పటి మున్సిపల్ పాలకులు అక్రమాలకు పాల్పడ్డారని విమర్శించారు. 2009 నుండి 2019 వరకు ట్యాంకర్ల కోసం మున్సిపల్ సొమ్ము ఎంతఖరు ్చ చేశారో గణాంకాలతో జాబితా విడుదల చేయాలని డిమాండ్‌చేశారు. ఆనాడు నిత్యం మున్సిపల్‌కార్యాలయం,ప్రధాన రహదారు ల్లో ప్రజలు నీటి కోసం ఆందోళన చేసేవారని గుర్తు చేశారు. టిడిపి పాలనలో గొల్లపల్లి ప్రాజెక్ట్ తీసుకువచ్చాక సమస్య పూర్తిగా తీరిపోయింద న్నారు. ఇప్పుడు ప్రతినెలా మున్సిపాలిటీ డబ్బు లు కట్టాల్సి వస్తోందని చెబుతున్న మీరు గొల్లపల్లి ప్రాజెక్ట్ అవసరం లేదని మున్సిపల్ కౌన్సిల్‌లో తీర్మానం చేయగలరా అంటూ సవాల్ చేశారు. వైసిపి నుండి ఆసిఫ్, వైస్‌చైర్మన్ జబివుల్లా, తదితరులు టిడిపి సభ్యులతో వాగ్వాదానికి దిగారు. కాగా వైస్‌చైర్మన్ బలరామిరెడ్డి మాట్లాడుతూ రానున్న వేసవిని దృష్టిలో వుంచుకుని నీటి సమస్య తలెత్తకుండా తగిన ప్రణాళికలను సిద ్ధం చేయాలని అధికారులకు సూచించారు. టేబుల్ అజెండాలో రెండవ అంశంపై టిడిపి సభ్యులు డీసెంట్ నోటీసును చైర్‌పర్సన్ ఇంద్రజకు ఇచ్చారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం గత ఏడాది తమ వార్డుల్లో జరిగినప్పటికి ఇంతవరుక ఒక్క అభివృద్ధి పని కూడా జరగలేదని ఇద్దరు వైసిపి కౌన్సిలర్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఇదిలా వుండగా అజెండాలోని 39వ అంశం రోడ్డు పేరు మార్పు వివాదాస్పదం కావడంతో కౌన్సిల్ ఆ అంశాన్ని ఉపసంహరించుకుంది. ఈ సమావేశంలో కమీషనర్ శ్రీకాంత్‌రెడ్డి, డిఇలు వెంకటరమణ, బాలసుబ్రమణ్యం, తదితరులు పాల్గొన్నారు.

ఆసరాతో అక్కా చెల్లెమ్మలకు భరోసా

- జగనన్న బలం మహిళలే - చంద్రబాబు ఆడి తప్పిన మాటను నెరవేర్చిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డి
- రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి, సమన్వయకర్త ఎం.వీరాంజినేయులు

ఆలూరు సాంబశివారెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న సమన్వయ కర్త ఎం.వీరాంజినేయులు ,సమావేశానికి హాజరైన మహిళా సంఘాల సభ్యులు

శింగనమల, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

మహిళలు ఆర్థికంగా స్వతంత్ర్య ప్రతిపత్తి కలిగిన నాడే అన్ని రంగాల్లో ముందంజ వేయగలుగుతారని, ప్రతి సంక్షేమ పథకాన్ని మహిళలకే అందించడం ద్వారా ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి మ హిళా సాధికారతకు పెద్ద పీట వేశారని, రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి అన్నారు. గురువారం మండలకేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో వైఎస్ఆర్ ఆసరా నాల్గవ విడత లబ్ధి కార్యక్రమాన్ని ఆలూరు సాంబశివారెడ్డి, సమన్వయ కర్త ఎం.రామాంజినేయులు ప్రారంభించారు. ఈసందర్భంగా ఆలూరు సాంబశివారెడ్డి మాట్లాడుతూ.. దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయలేని విధంగా సంక్షేమ పథకాలను అందిస్తున్న ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు. ఎక్కడ మహిళలు సంతోషంగా ఉంటారో.. అక్కడ దేవతల ఆశీర్వాదం ఉంటుందని పెద్దలు చెబుతుంటారని, గతంలో వైఎస్ఆర్.. ప్రస్తుం వైఎస్.జగన్‌ముఖ్యమంత్రి కావడానికి అక్కా చెల్లెమ్మలే కారణమన్నారు. గత టిడిపి హయాంలో చంద్రబాబునాయుడు డ్వాక్రా మహిళలకు రుణమాఫీ చేస్తామని, అధికారంలోకి వచ్చాక మొండి చేసి చూపించిన విషయాన్ని గుర్తు చేశారు. నాటి పాదయాత్రలో మహిళల కోరిక మేరకు డ్వాక్రా రుణాలు మాఫీ చేస్తానని ప్రకటించిన జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత దశల వారీగా నాలుగు విడతల్లో రుణమాఫీ చేసి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని ప్రశంసించారు. జగనన్న ఆశీస్సులతో నిరుపేద కుటుంబం నుంచి వచ్చిన రామాంజినేయులను ప్రజలంతా ఆశీర్వదించాలని కోరారు. అనంతరం ఎం.వీరాంజినేయులు మాట్లాడుతూ.. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి డాక్టర్ బిఆర్.అంబేద్కర్ అడుగు జాడల్లో నడుస్తూ పేదల పక్షపాతిగా నిలిచారన్నారు. కులం, మతం పార్టీలకు అతీతగా నేరుగా అక్కా చెల్లెమ్మల ఖాతాల్లోకి జమా చేస్తున్నారన్నారు. గత టిడిపి పాలనలో ఇచ్చిన మాట తప్పితే నేడు ఇచ్చిన మాటను జగన్‌మోహన్‌రెడ్డి నిలబెట్టుకున్నారన్నారు. సంక్షేమ పాలన మరోసారి కొనసాగాలంటే వైఎస్.జగన్‌ను మరోసారి ముఖ్యమంత్రిని చేసుకుందామన్నారు. అనంతరం 5.45 కోట్ల చెక్కును మహిళా సంఘాల లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా మహిళలు వైకాపా శ్రేణులు, మహిళలు కలిసి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఎపి నాటక అకాడమి చైర్మన్ సిహెచ్.ప్రమీళ, సింగిల్ విండో అధ్యక్షులు బొమ్మనశ్రీరామిరెడ్డి, ఎంపిపి యోగేశ్వరి, ఎంపిడిఓ బివి.రమణ, మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ గీతాభాయి, వైస్ ఎంపిపి విజయ, చెన్నకేశవులు, నిదనవాడ ఎంపిటిసి సునీత, గ్రామ సర్పంచు నాగమునెమ్మ, గో పాలిరెడ్డి, కోఆప్షన్ మెంబర్ అలీ బాషా, వైసీపీ జిల్లా మహిళ కార్యదర్శి బండి లలితా కళ్యాణి, ఎటిఎం నారాయణస్వామి, ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కోవిడ్ వల్లే అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులు ఆలస్యం

- కరోనా సమయంలో కాటి కాపర్ల సేవలు మరువలేనివి - ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

గ్యాస్ ఆధారిత స్మశాన వాటికను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అనంత

అనంతపురం సిటీ, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

వైసీపీ 56 నెలల పాలనలో రెండున్నరేళ్లు కోవిడ్ మహమ్మారితోనే సమయం గడిచిపోయిందని అందుకే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు చేయలేకపోయామని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. నగరంలోని గుత్తిరోడ్డు, హరిశ్చంద్ర ఘాట్‌లో రూ.1.50 కోట్లతో నూతనంగా నిర్మించిన గ్యాస్ ఆధారిత దహన వాటికను గురువారం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా యంత్రం పనితీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు నగరంలో రూ.1000 కోట్లకు పైబడి ఖర్చు చేసి అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా నగరం మీదుగా పంగల్ రోడ్డుమీద నుంచి బళ్లారి బైపాస్ వరకు సోమలదొడ్డి నుంచి పాతూరు వరకు గుత్తిరోడ్డును ఫోర్‌లైన్ రహదారులుగా తీర్చి దిద్దామన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు కరోనా మూలంగా అండర్ గ్రౌండ్ పనులను చేపట్ట లేక పోయామని ఎన్నికల తర్వాత పనులను ప్రారంభించి పూర్తి చేస్తామని స్పష్టంచేశారు. కరోనా సమయంలో కాటికాపర్లు అందించిన సేవలు మరువలేనివన్నారు. దహన సంస్కారాల ఏర్పాటు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక నిధులు అందించడం వల్ల ఏర్పాటు చేశామని, యంత్రం ఏర్పాటులో ఆర్యవైశ్యులు అందించిన తోడ్పాటు మరువలేనివన్నారు. త్వరలోనే గుత్తిరోడ్డులోని హరిశ్చంద్ర ఘాట్‌కు వచ్చే రహదారిఇని విస్తరిస్తామనిపేర్కొన్నారు. కార్యక్రమంలో నగర మేయర్ వసీం, డిప్యూటీ మేయర్ కొగటం విజయబాస్కర్‌రెడ్డి ఆర్యవైశ్య సంఘం నేతలు కార్పోరేటర్లు నాయకులు పాల్గొన్నారు.

వైసీపీ అభ్యర్థిని నేనే... మెట్టు

ఆసరా సభలో మాట్లాడుతున్న మెట్టు గోవిందరెడ్డి...

డి.హీరేహాళ్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:

త్వరలోరాబోయే సార్వత్రికఎన్నికల్లో రాయదుర్గం అసెంబ్లీ నియోజకవర్గంనుంచి వైసీపీ అభ్యర్థిగా నేనేపోటీలోఉంటానని వైసీపీ నియోజకవర్గం సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి స్పష్టం చేశారు. గురువారం డి.హీరేహాళ్ మండల కేంద్రంలో జరిగిన ఆసరాకార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సోషియల్‌మీడియా ఇష్టానుసారంగా పోస్టులు పెడుతూ అసత్యప్రచారాలు ప్రజల్లోకి తీసుకెళుతున్న తీరు సరైంది కాదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రాయదుర్గం వైకాపా అభ్యర్థిగా మెట్టును తప్పించి మంత్రి గుమ్మనూరు జయరాంకు టికెట్ ఇచ్చే పరిస్థితులు ఉన్నాయంటూ మీడియాలో పోస్టులు పెట్టడం పై ఆయన అసహనం వ్యక్తం చేశారు. మాట తప్పని మడమ తిప్పని జననేత జగన్ అన్న ఒకసారి నిర్ణయం తీసుకున్నారంటే అందుకు తీరుగుండదని మెట్టు ఆసరా సమావేశంలో వివరించారు. వైకాపా అభ్యర్థిని మారుస్తారన్న ఆరోపణల్లో నిజం లేదని ఇలాంటి అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మొద్దని మెట్టు తెలిపారు. రాయదుర్గం వైసీపీ అభ్యర్థిగా తానే ఉంటానని ఇందులో ఎలాంటి మార్పు ఉండదని తానంటే గిట్టని కొందరు కావాలనే పనిగట్టుకుని ఇలాంటి ప్రచారాలను తరలించారని ఆయనస్పష్టం చేశారు. రాష్ట్ర ప్రజలను అన్ని రంగాలందు అభివృద్ధి పరిచి సుపరిపాలన సాగిస్తూ జనహృదయాల్లో సుస్థిర స్థానం ఏర్పరుచుకున్న మన సీఎం జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేసేకుందామని ఆయన చెప్పారు. ముఖ్యంగా వైకాపా కార్యకర్తలు, నాయకులు వందతులు నమ్మవద్దని మెట్టు గోవిందరెడ్డి రాయదుర్గం వైకాపా అభ్యర్థిని ప్రజల్లో విస్తృత ప్రచారం చేయాలని ఆయన ఈ సందర్భంగా పార్టీ శ్రేణులకు సూచించారు.

టిడిపిలో చేరిన డాక్టర్ నీలకంఠరెడ్డి...

కణేకల్లు, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:

కణేకల్లు మండలంలోని సొల్లాపురం గ్రామానికి చెందిన డాక్టర్ నీలకంఠారెడ్డి గురువారం తెలుగుదేశం పార్టీలో చేరారు. ఉండవల్లి నివాసంలో నారా చంద్రబాబు నాయుడు పసుపు కండువా కప్పి ఆయన్ను పార్టీలోకి ఆహ్వానించారు. మేధావుల చేరిక వల్ల పార్టీకి ప్రజల్లో సానుకూలత పెరుగుతుందని చంద్రబాబు ఆకాక్షించారని అన్నారు. అందరం కలిసి కట్టుగా పనిచేసి రాష్ట్రాన్ని బాగుచేసుకుందామని నీటకంఠారెడ్డితో అన్నారు. మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు గురువారం ఆయనన్ను చంద్రబాబు వద్దకు తీసుకెళ్లి టిడిపిలో చేర్పించారు. ఆయన వెంట వాల్మీకి, బోయ సాధికార కమిటి జిల్లా అధ్యక్షుడు ప్రతాప్‌నాయుడు కూడా ఉన్నారు.

చంద్రబాబు సమక్షంలో టిడిపిలో చేరుతున్న డాక్టర్ నీలకంఠరెడ్డి

02ATP27_02ATP27.qxd 15-02-2024 PM 10:05 Page 1

కార్మికులకు అండగా ఉంటూ పోరాడుతాం.. - ఉమా మహేశ్వర నాయుడు

కళ్యాణదుర్గం టౌన్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

కార్మికులకు సంఘీభావం తెలియజేస్తున్న దృశ్యం

కార్మికుల సమస్యల పరిష్కారం అయ్యేంతవరకు వారికి అండగా ఉంటూ పోరాడేందుకు పార్టీ సిద్ధంగా ఉందని కళ్యాణదుర్గం నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జ్ మాదినేని ఉమా మహేశ్వరనాయుడు అన్నారు. గురువారం కళ్యాణదుర్గంలోని శ్రీరామిరెడ్డి పంప్ హౌస్ వద్ద కార్మికులు చేపడుతున్న సమ్మెకు ఉమా మహేశ్వరనాయుడు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అధికారులు కాంట్రాక్టర్లు కుమ్మక్కై కార్మికుల కడుపు కొట్టారని విమర్శించారు. వారికి రావాల్సిన వేతనాలు, అలవెన్స్‌లు అడిగితే వైసీపీ నాయకులు దౌర్జన్యానికి దిగుతున్నారని మండిపడ్డారు. ప్రజాస్వామ్యంలో నిరసన చేసే హక్కు కూడా లేదా అంటూ పోలీసులను ప్రశ్నించారు. పంపు హౌస్ వద్ద కార్మికులు నిరసన చేస్తూ ఉంటే వైసీపీ నాయకులు, పోలీసులతో కలిసి దౌర్జన్యానికి దిగడం దారుణమన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు టిడిపి ముందు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

డాక్టర్ వైఎస్.విమలారెడ్డిని సన్మానించిన అనంత శాసనసభ్యులు

కళ్యాణదుర్గం టౌన్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

విమలారెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

ఉత్తమ సామాజిక, సువార్త సేవకు పురస్కారం, సన్మానం అందుకొన్న చల్లా కిషోర్ చౌదరి, అంతర్జాతీయ సువార్తికురాలు, దివంగత రాష్ట్ర ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్.రాజశేఖర్‌రెడ్డి సోదరి, డాక్టర్ వైఎస్.విమలరెడ్డి, అనంతపురం శాసనసభ్యులు అనంత వెంకటరామిరెడ్డిచే కళ్యాణదుర్గంకు చెందిన రాష్ట్ర ఉత్తమ సామాజిక సేవా అవార్డు గ్రహీత, పాస్టర్స్ వెల్ఫేర్ అసోషియేషన్ అధ్యక్షులు, సువార్తికుడు చల్లా కిషోర్ చౌదరికి ఘనంగా సన్మానం చేశారు. ఇంకా సామాజిక సేవలో ముందుండాలి అని, సువార్త సేవలో మరింతగా కృషి చేయాలని వైఎస్.విమలమ్మ కోరారు. చల్లా కిషోర్‌చౌదరి, డాక్టర్ వైఎస్.రాజశేఖర్‌రెడ్డి ప్రేరణతో యువజన, విద్యార్థి రాజకీయాలలో రాణించి మంచి గుర్తింపు పొందరని, వారి తండ్రి పెద్దలు చల్లా రాజశేఖర్ చౌదరి కూడా నీతి నిజాయితీగా రాణించారని అనంతపురం ఎమ్మెల్యే అనంత ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రెడ్డి వారి నెహెమ్యా నాగరాజు, చర్చ్ కమిటీ ప్రెసిడెంట్ చల్లా రాజశేఖర్‌చౌదరి, పాస్టర్ మానేశ, రోజ్లీ రాజేష్, స్వరూప్, సెలిన చౌదరి, ప్రెస్కిల్లా, పాస్టర్స్ జాన్‌పాల్, డేవిడ్ పాల్, చార్లెస్ నాయక్, బైపాల్ పాల్గొన్నారు. హర్షం వ్యక్తం చేశారు.

అనారోగ్యంకు గురైన బాలుడికి ఆర్థికసాయం అందించిన బద్దేనాయక్

బ్రహ్మసముద్రం ఫిబ్రవరి 15 ప్రభాతవార్త,

ఆర్థికసాయం అందిస్తున్న బద్దేనాయక్

మండలకేంద్రంలోని కూలిపనులు చేసుకొని జీవనం సాగిస్తున్న గొల్ల నరశింహులు లలితమ్మల నాలుగు సంవత్సరాలబాలుడురామ్మూర్తికి బ్రేయిన్‌కు సంభందించి మెదడు వాపువ్యాదితో భాధప డుతున్న విషయం తెలుసుకొన్న ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ బద్దేనాయక్ బాలుడికి 15 వేల రుపాయలచెక్ 8 వేలు విలువచేసే సరుకులను వారికి అందించారు ఆపదలో ఆదుకున్న ఇన్ఫినిటీ ట్రస్ట్‌చైర్మెన్‌కు ధన్యవాదాలు తెలిపారు.

గుండిగానిపల్లి గ్రామసచివాలయం,ఆర్‌బీకేలను ప్రారంభించిన ఎంపి తలారి రంగయ్య

బ్రహ్మసముద్రం ఫిబ్రవరి 15 ప్రభాతవార్త,

సచివాలయం,ఆర్‌బీకేలను ప్రారంభించిన ఎంపి తలారి రంగయ్య

మండలంలోని గుండిగానిపల్లిలో గ్రామసచివాలయం, ఆర్‌బీకేలను ప్రారంభించిన కళ్యాణదుర్గం సమన్వయకర్త ఎంపి తలారి రంగయ్య, సర్పంచ్ సుజాతమ్మ. అనంతరం రంగయ్య మాట్లాడుతూ గ్రామాలలో పాలన ప్రజలకు అత్యంత చేరువలో వుండాలని వైసీపి ప్రభుత్వం మన ముఖ్యమంత్రి జగన్ ప్రతి పంఛాయితీలలో గ్రామసచివాలయం, ఆర్‌బీకేలు, హెల్త్‌సెంటర్‌లను కోట్లు కర్చుచేసి రైతులకు,ప్రజలకు ఉన్నఊరిలోనే ప్రభుత్వ సేవలను అందించాలని ఉద్దేశంతో ప్రవేశపెట్టిన సచివాలయాలద్వారా ప్రజలకు సేవలను ప్రజలకు అందించే భాద్యత ప్రతి అధికారిపై వుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటీసి ప్రభావతి,ఎంపిపి కంభం చంద్రశేఖర్‌రెడ్డి,సింగల్‌విండో రామాంజినేయులు,కన్వీనర్ బసవరాజు,రైతుసంఘం అధ్యక్షుడు గోపాల్‌రెడ్డి,రాష్ట్ర వీరశైవ డైరెక్టర్ ప్రసాద్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, పాలబండ్ల చంద్రశేఖర్‌రెడ్డి, దేవిపుత్రా, భూషప్ప, మంజునాథ,శెట్టిగారి మంజునాథ, యల్లప్ప,శరణప్ప,తదితరులు కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు

వాహనాల తనిఖీ

లేపాక్షి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

రికార్డులను పరిశీలిస్తున్న ఎస్ఐ

మండల కేంద్రానికి సమీపంలోని గలిబిపల్లి క్రాస్‌లో ఎస్ఐ గోపి సిబ్బందితో కలిసి గురువారం వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనాలకు సంబంధించి రికార్డులు, డ్రైవర్‌కు సంబంధించిన డ్రైవింగ్ లైసెన్స్, తదితర రికార్డులను తనిఖీ చేశారు. గతంలో ఫెనాల్టీలు చెల్లించని వారిని వెంటనే చెల్లించాలని ఎస్ఐ సూచించారు.

17న సాదారణ సర్వసభ్య సమావేశం...

గుమ్మఘట్ట, ఫిబ్రవరి 15 ప్రభతవార్త:

ఈ నెల 17వ తేదీ(శనివారం) మండల పరిషత్ సాదారణ సర్వసభ్య సమావేశంను మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహిస్తున్న మండల పరిషత్ అభివృద్ధి అధికారి గౌరిదేవి గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కావున శనివారం ఉదయం 10గంటలకు సమావేశం ప్రారంభమౌతుందన్నారు. ఈ సమావేశానికి మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు, జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు, గ్రామ సర్పంచులు, కోఆప్షన్ సభ్యులు మరియు మండల స్థాయి అధికారులు సబందిత శాఖల సమాచారంతో తప్పక హాజరు కావాలని ఆమె కోరారు. హాజరు కాని అధికారుల అటెండెన్స్ జాబితాను ఉన్నత అధికారులకు తదుపరి చర్య నిమిత్తం పంపడం జరుగుతుందని పేర్కొన్నారు.

మృతుని కుటుంబానికి నారా భువనేశ్వరి సాయం

హిందూపురం, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త


చెక్కును అందిస్తున్న నారా భువనేశ్వరి

టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి నిజం గెలవాలి పేరుతో నిర్వహిస్తున్న పర్యటన గురువారం హిందూపురంలో జరిగింది. ఉదయం హిందూపురం పట్టణానికి చేరుకోగానే స్థానిక టిడిపి శ్రేణులు ఆమెకు ఘనస్వాగతం పలికారు. అనంతరం శ్రీకంఠపురం ప్రాంతానికి చేరుకున్నారు. చంద్రబాబును అరెస్ట్ చేసిన సమయంలో స్థానిక ఉప్పర అంజనప్ప మనస్థాపం చెంది చనిపోయాడని ఆ కుటుంబానికి 3 లక్షల రూపాయల చెక్కును ఆమె అందచేశారు. ఈ సందర్భంగా కుటుంబసభ్యులతో కొద్దిసేపు యోగక్షేమాలను ఆమె అడిగి తెలుసుకున్నారు. అనంతరం మడకశిర పర్యటనకు బయలుదేరి వెళ్లారు.

ఆలయ అభివృద్ధికి నిధులు విడుదల చేయండి

హిందూపురం టౌన్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

మంత్రితో మార్కెట్ యార్డువైస్‌చైర్మన్ మహేంద్రరెడ్డి

మండలంలోని చలివెందుల గ్రామ పంచాయతీ రాచపల్లిలో వెలసిన శ్రీఆంజనేయస్వామి ఆలయం అభివృద్ధికి 70 లక్షల రూపాయల నిధులు విడుదల చేయాలని గురువారం మార్కెట్ యార్డువైస్‌చైర్మన్ రాచపల్లి మహేంద్రరెడ్డి దేవాదాయశాఖ మంత్రి కొట్టు సత్యనారాయణను కలిసి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఇచ్చిన సిఫారస్ లేఖను అందచేశారు. ఆలయ అభివృద్ధికి ఎండోమెంట్ ద్వారా 70 లక్షల రూపాయల నిధులు విడుదల చేయాలని మంత్రిని కోరగా మంత్రి సానుకూలంగా స్పందిస్తూ త్వరలో నిధులు విడుదల చేసేందుకు చర్యలు తీసుకుంటామని హామి ఇచ్చినట్లు తెలిపారు.

చదువుతో పాటు సేవాగుణం పెంపొందించుకోవాలి

హిందూపురం టౌన్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ వీరభద్రప్ప

విద్యార్థులు చదువుతో పాటు సేవాగుణాన్ని కూడా పెంపొందించుకోవాలని బాలాజీ కళాశాల ప్రిన్సిపాల్ వీరభద్రప్ప అన్నారు. హిందూపురం రూరల్ ఊటుకూరు బసవనపల్లి గ్రామంలో గురువారం ఎన్ఎస్ఎస్ ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వీరభద్రప్ప మాట్లాడుతూ భూమి మన ఇళ్లు లాంటిదని దానిని శుభ్రంగా ఆకుపచ్చగా వుండడానికి ప్రతి ఒక్కరూ నిరంతరం కృషి చేయాలని అదేవిధంగా ఎన్ఎస్ఎస్ శిబిరంలో పాల్గొన్న విద్యార్థుల యొక్క సేవా తత్వాన్ని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో గోపాలకృష్ణ, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

సిద్ధం సభను విజయవంతం చేయండి

హిందూపురం టౌన్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

సమావేశంలో మాట్లాడుతున్న వేణురెడ్డి

ఈ నెల 18వ తేదీన అనంతపురం జిల్లా రాప్తాడు నియోజకవర్గంలో జరిగే సిద్ధం సభను విజయవంతం చేయాలని వేణురెడ్డి కోరారు. సిద్ధం సభ జరుగుతున్న క్రమంలో గురువారం పార్టీ కార్యాలయంలో వేణురెడ్డి వైసిపి నాయకులు, కార్యకర్తలతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. హిందూపురం నుండి సిద్ధం సభకు 50 బస్సులు ఏర్పాటు చేయడం జరిగిందని పార్టీ నాయకులు, కార్యకర్తలు అన్ని విభాగాల నాయకులు సిద్ధం సభకు తప్పకుండా హాజరు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం సిద్ధం పోస్టర్లను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

18న జరిగే సిద్ధం సభకు తరలిరండి

లేపాక్షి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

మాట్లాడుతున్న మండల కన్వీనర్ నారాయణస్వామి

ఈ నెల 18వ తేదీన రాప్తాడులో జరిగే సిద్ధం సభకు తరలిరావాలని వైకాపా నాయకులు వేణురెడ్డి, మండల కన్వీనర్ నారాయణస్వామి, జెడ్‌పిటిసి బాణాల శ్రీనివాసరెడ్డిలు పిలుపునిచ్చారు. గురువారం మండల కాంప్లెక్స్ ఆవరణలో వైసిపినాయకులు, కార్యకర్తల సమావేశాన్నినిర్వహించారు. మండల వ్యాప్తంగా 34 బస్సులు ఏర్పాటు చేయడానికి సిద్ధంగా వున్నామని ప్రతి ఒక్క నాయకుడు, కార్యకర్త ప్రత్యేక చొరవ తీసుకుని సిద్ధం సదస్సుకు హాజరయ్యేవిధంగా ప్రత్యేక శ్రద్ధతీసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో పలువురు సర్పంచులు, ఎంపిటిసిలు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆర్‌జెడికి వైఎస్ఆర్‌టిఎ నాయకుల ఘనస్వాగతం

పుట్టపర్తి, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త

కడప ప్రాంతీయ సంచాలకులుగా బాధ్యతలు చేపట్టి తొలిసారిగా శ్రీసత్యసాయి జిల్లా బుక్కపట్నం జిల్లా శిక్షణా కేంద్రంలో ఏర్పాటు చేసిన ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, అన్ని మండలాలల విద్యాశాఖ అధికారుల సమావేశంకు విచ్చేసిన ఆర్‌జెడి వై.రాఘవ రెడ్డికి వైఎస్ఆర్‌టిఎ నాయకులు ఘనంగస్వాగతం పలికారు. ఆయన ను పూలమాలలు, దుశ్శలువతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయనను ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న పలు సమస్యలు పరిష్కరించాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌టిఎ ప్రధాన కార్యదర్శి పి.వి.రమణారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఇంద్రప్రసాద్, గౌరవాధ్యక్షులు పుల్లారెడ్డి, రాష్ట్ర నాయకులు జంషీద్, రవీంద్రారెడ్డి, గంగాధర్ రెడ్డి, మండల నాయకులు సుబ్బారెడ్డి, శంకర తదితరులు ఘనంగా సత్కరించినవారిలో ఉన్నారు.

ఆర్‌జెడిని సన్మానిస్తున్న వైఎస్ఆర్‌టిఎ నాయకులు

కార్యకర్తలతో తలారి రంగయ్య ఆత్మీయ సమావేశం

- టిడిపిని వీడి వైసిపిలో చేరిన పలు కుటుంబాలు

కంబదూరు,ఫిబ్రవరి 15,ప్రభాతవార్త:

పార్టీలోకి ఆహ్వానిస్తున్న దృశ్యం

మండలంలో గురువారం ఎంపీ, కళ్యాణదుర్గం వైకాపా సమన్వయకర్త తలారి రంగయ్య పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన అచ్చంపల్లి, చెన్నంపల్లి, అయ్యంపల్లి, కురాకులపల్లి, గ్రామాల్లోని వైసిపి నాయకులు,కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు.తోలుత ఆయన వైఎస్ఆర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు.సమావేశంలో పాల్గొన్న రంగయ్య మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో ప్రతి ఒక్క కార్యకర్త సైనికుల్లా పని చేసి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విజయం కోసం పని చేయాలని పిలుపునిచ్చారు.కురాకులపల్లి,ఆయ్యంపల్లి గ్రామాలలో తెలుగుదేశం పార్టీని వీడి పలు కుటంబాలు వైసిపి చేరాయి. వైసిపిలో చేరిన వారికి తలారి రంగయ్య సాధరంగా పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.అనంతనన పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ సిఎం జగన్ మోహన్‌రెడ్డి ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వైసిపిలో చేరామన్నారు.ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ఆసరా మహిళా సంఘాల సభ రసాబాస..

డి.హీరేహాళ్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:

సభలో మాట్లాడుతున్న టిడిపి ఎంపిటిసి మొండి మల్లికార్జున

మండల కేంద్రంలో నిర్వహించిన ఆసరా మహిళా సంఘాల సభ గురువారం రసాబాసగా మారింది. ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి, వైసీపీ నియోజకవర్గం ఇన్‌చార్జ్ మెట్టు గోవిందరెడ్డి, వైసీపీ, టిడిపికి చెందిన పలువురు ఎంపిటిసిలు, జడ్పిటిసి సభ్యులు పాల్గొన్న ఈ సభలో గందరగోళం నెలకొంది. ఈ

వైకాపా నేతలతో వాగ్వివాదం చేసుకుంటున్న ఎంపిటిసి గంగాధర్

సందర్భంగా పలువురు వైసీపీ ఎంపిటిసి సభ్యులు మాట్లాడిన అనంతరం టిడిపి ఎంపిటిసి సభ్యులు మొండి మల్లికార్జున మాట్లాడుతూ ద్వాక్రా పొదుపు సంఘాలను చంద్రబాబునాయుడు హయాంలో ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. దీంతో వైసీపీ సభ్యులు ఆయన ఉపన్యాసానికి అడ్డు తగిలారు. టిడిపి ఎంపిటిసి గంగాధర్ వైసీపీ సభ్యులను నిలదీస్తూ ఏ హోదాలో మెట్టు గోవిందరెడ్డి ఈ సభకు హాజరైయారని, అధికారులు ప్రోటోకాల్‌ను ఉల్లంగించారని ఆయన వైకాపా నాయకులతో వాదనలకు దిగారు. ఈ సందర్భంగా వేదిక మీద గర్షణ వాతావరణం చోటు చేసుకోవడంతో పోలీసులు జోక్యం చేసుకుని ఇరువుకి సర్దిచెప్పారు. అనంతరం వైసీపీ నేత తీరుపై నిరసన తెలుపుతూ సభ నుండి టిడిపి ఎంపిటిసి సభ్యులు వాకవౌట్ చేశారు. దీంతో సభ రసాబాసగా మారింది.

దేవాలయ భూమిని ప్రైవేటు వ్యక్తులకు కట్టపెట్టడం చట్ట వ్యతిరేకం...విశ్వహిందూ పరిషత్

రాయదుర్గం, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:

తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న విశ్వహిందూ పరితష్ సభ్యులు

పట్టణంలో వెంకటేశ్వర కాలనీ ప్రక్కన శ్రీ వెంకట రమణ దేవాలయంకు సంబందించిన మాన్యంభూమి అధికారులు ప్రైవేటు వ్యక్తులకు నిబంధనలకు వ్యతిరేకంగా కేటాయించడం చట్టవ్యతిరేకమ నివిశ్వహిందూపరిషత్ పేర్కొంది. ఈ మేరకు గురువారం స్థానిక తహసీల్దార్ చిట్టిబాబుకు ఫిర్యాదుచేశారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు దేవరెడ్డిపల్లి రాజేష్ మాట్లాడుతూ హిందూవుల మనోబావాలను దెబ్బతీసేలా దేవాలయ భూములను అక్రమంగా అన్యాక్రాంతం చేయడం హిందూవులకు అధికారులే ద్రోహం చేస్తున్నారని పేర్కొన్నారు. హిందూవులలో చైతన్యంలేకపోవడంవల్ల పాలకులు, అధికారులు ఇష్టారాజ్యంగా బొజ్జగింపు రాజకీయాల కోసం ఇతర వర్గాలకు కేటాయించడం పథకం ప్రకారం జరుగుతోందన్నారు. పట్టణంలోని నడిబొడ్డులో వక్‌బోర్డు భూములు విరివిగా అందుబాటులో ఉన్నా హిందూ దేవాలయంకు సంబందించిన భూమిని నిబంధనలు పాటించకుండా అక్రమంగా ఆ వర్గానికి అందించడానికి అధికారులు, పాలకులు అత్యుస్సాహంచూపడంలో ఆంతర్యమేమిటో అర్థం కాలేదన్నారు. ఈస్థలాన్ని ఇతరవర్గాలకు అప్పగించడానికి పురపాలక సంఘం చేసినతీర్మాణం చట్టవిరుద్ధంగాఉందని, దీనిని వెంటనేవెనక్కు తీసుకోవాలన్నారు. ఈ భూమిని స్థానిక కాలనీ వాసుల అవసరాల కోసం ఇళ్లలేని నిరుపేదలకు పట్టాలు మంజూరు చేయాలని విశ్వహిందూ పరిషత్ డిమాండ్ చేసింది. ఈసందర్భంగా స్థలాన్ని పరిశీలించడానికి వెళ్లిన పరిషత్ సభ్యులకు స్థానిక ప్రజలు ఈభూమిని కాపాడాలని వేడుకోవడం జరిగింది. అవసరమైతే చట్టపరంగా పోరాడటానికి విశ్వహిందూ పరిషత్ సిద్ధంగా ఉందన్నారు. పట్టణంలో అనేకప్రాంతాల్లోఒకవర్గంవారుఅన్యాక్రాంతంగా ఖబ్జాచేసి ఆక్రమించుకున్న ప్రభుత్వదేవాలయభూములను తిరిగిస్వాదీనంచేసుకోవాని విశ్వహిందూ పరిషత్‌కోరింది. ఈకార్యక్రమంలో ప్రధానకార్యదర్శి మద్దిలేటి సత్యనారాయణ, మరమందిర్ ప్రముఖ పేర్మిశ్రీనివాసులు, అర్చక ప్రముఖ్ ఆనంద్, సంపతప్రముఖ్‌వినోద్,గోరక్షతలప్రముఖ్‌ప్రశాంత్, మహేష్ పాల్గొన్నారు.

విఆర్‌కు కదిరి హెడ్ కానిస్టేబుల్

పుట్టపర్తి, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త : కదిరిలో పని చేస్తున్న హెడ్‌కానిస్టేబుల్ రామాంజిని విఆర్‌కు పంపుతూ శ్రీసత్యసాయి జిల్లా ఎస్పి ఎస్వి. మాధవ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. హెడ్ కానిస్టేబుల్‌పై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో సమగ్ర విచారణ చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. తప్పు ఎవరు చేసినా ఉపేక్షించేది లేదని, శాఖ పరంగా చర్యలు తీసుకుంటామని ఎస్పి హెచ్చరించారు.

ఈ నెల 17న వాలంటీర్‌లకు సత్కారం

నంబులపూలకుంట, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:

ఎన్‌పికుంట మండలంలోని గ్రామ వాలంటీర్‌లకు ఈ నెల 17న సేవా వజ్ర, సేవా రత్న, సేవా మిత్ర వంటి బిరుదులతో వందనం(సత్కారం) కదిరి ఎమ్మెల్యే పివి సిద్దారెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని మండల ప్రజా పరిషత్ కార్యాలయం నుండి గురువారం పత్రిక ప్రకటన విడుదల చేయడం జరిగింది. కావున మండల ఎంపిపిలు, యంపిటిసిలు, జెడ్పిటిసి సభ్యులు,ఎన్‌పికుంట సింగిల్ విండో అధ్యక్షులు రాష్ట్ర కార్పోరేషన్ డైరెక్టర్‌లు మరియ సర్పంచ్‌లు మరియు ఇతర ప్రజాప్రతినిధులు తప్పకుండా హాజరుకావాలన్నారు.

చిన్న సమస్యలకు షాకాజ్ నోటీసులు ఇవ్వడం అన్యాయం

నంబులపూలకుంట, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:

కదిరి నియోజకవర్గంలోని కుమ్మరాండ్లపల్లి జెడ్పి ఉన్నత పాఠశాలను జిల్లా విధ్యాశాఖాధికారి మీనాక్షి తనిఖీ చేసి ఉన్నత పాఠశాలలోని హెచ్‌యం, నలుగురు ఉపాధ్యాయులకు షోకాజు నోటీసులు ఇవ్వడాన్ని రాష్ట్రోపాధ్యాయ సంఘంపక్షాన జిలా అధ్యక్ష ప్రదానకార్యదర్శులు హరిప్రసాద్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డిలు తీవ్రంగా ఖండించారు. చిన్న సమస్యలను భూతద్దంలో చూసి షోకాజు నోటీసులు ఇవ్వడం అన్యాయం అని, ఉపాధ్యాయుల తీవ్రమైన పని ఒత్తిడిలో మానసికంగా కృంగిపోతున్న వేల షోకాజు నోటీసులు ఇవ్వడం అన్యాయం అని ప్రశ్నించారు. జిల్లా విధ్యాశాఖాధికారి మీనాక్షి స్పందించి తక్షణం షోకాజు నోటీసులను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

మహిళలకు జగనన్న ఆసరా

మాట్లాడుతున్న ఇన్‌చార్జ్ దీపిక, శాంతమ్మలు

చిలమత్తూరు, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

మహిళలకు జగనన్న ఆసరా నిలుస్తూ ప్రతి ఏడాది 45 సంవత్సరాలు నిండిన ఒక్కో మహిళకు 18 వేల రూపాయల చొప్పున సాయం అందచేస్తున్నారని తద్వారా మహిళలు స్వయం శక్తితో ఎదుగేందుకు ఆర్థిక స్థితిగతులు మెరుగు పరిచేందుకు ఈ ఆర్థిక సాయం ఉపయోగపడుతుందని వైసిపి హిందూపురం ఎమ్మెల్యే అభ్యర్థి దీపిక, ఎంపి అభ్యర్థి శాంతమ్మలు పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం చిలమత్తూరు మండల కేంద్రం ఆర్‌బికె కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన సభలో వారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి అనూష, ఎంపిపి పురుషోత్తంరెడ్డి, సీనియర్ నాయకులు, ఎంపిటిసి జగన్‌మోహన్‌రెడ్డి, నాగరాజుయాదవ్, కన్వీనర్ రాజారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, సర్పంచు తిరుమలేష్, సంధ్య, తదితరులు పాల్గొన్నారు.

కనీస సౌకర్యాల కల్పన తప్పనిసరి

- జాయింట్ కలెక్టర్ అభిషేక్‌కుమార్

చిలమత్తూరు, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

పోలింగ్ బూత్ వద్ద పరిశీలిస్తున్న జాయింట్ కలెక్టర్ అభిషేక్‌కుమార్

పోలింగ్ బూతుల్లో కనీస సౌకర్యాల కల్పన తప్పనిసరి అని శ్రీసత్యసాయి జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్‌కుమార్ అన్నారు. గురువారం ఆయన మండల కేంద్రంలోని ఉర్దూ ప్రాథమిక పాఠశాల పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించి అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎలాంటి సౌకర్యాలు లేవన్నారు. పక్కన వున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భవనాలను సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు. ర్యాంపుసౌకర్యం, విద్యుత్ సౌకర్యం కల్పించాలన్నారు. అవకాశాలు చూసుకుని ఉర్దూ ప్రాథమిక పాఠశాలలో వున్న బూతులను హైస్కూల్‌లోకి మార్పు చేసిలెప్ట్‌వింగ్ రైట్‌వింగ్‌అని పార్టీషన్‌చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ భాగ్యలత, సర్వేయర్ సురేష్, బిఎల్‌ఒలు పాల్గొన్నారు.

నారా భువనేశ్వరీకి ఘనవీడ్కోలు

పుట్టపర్తిటౌన్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త

నారా భువనేశ్వరీకి వీడ్కోలు పలుతున్న దృశ్యం

సత్యసాయి జిల్లాలో మూడు రోజుల పాటు నిజం గెలవాలి పర్యటన ముగించుకొని గన్నవరంకు బయలుదేరి వెళ్ళిన నారా భువనేశ్వరీకి తెలుగు తమ్ముళ్ళు ఘనంగా వీడ్కోలు పలికారు. గురువారం సత్యసాయి విమానాశ్రయం నుండి ప్రత్యేక విమానంలో ఆమె గన్నవరం బయలుదేరి వెళ్ళారు. చంద్రబాబు అక్రమ అరెస్ట్‌తో మనస్థాపం చెంది మృతి చెందిన కార్యకర్తల కుటుంబాలను ఆమె పరామర్శించి ఆర్థిక సాయం చేశారు. పుట్టపర్తి, ఓడిసి, కదిరి, రామగిరి, రాప్తాడు, ధర్మవరం, మడకశిర మండలాల్లో ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాటాల్డఉతూ, సత్యసాయి జిల్లాలో తనకు సహకరించిన టిడిపి నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేశారు. వీడ్కోలు పలికిన వారిలో మాజీ మంత్రులు పల్లె రఘునాథ్ రెడ్డి, పరిటాల సునీత, జిల్లా అధ్యక్షులు బి.కె.పార్థసారథి, పెనుకొండ సబితమ్మ, బండారు శ్రావణి, సామకోటి ఆదినారాయణ, జయప్రకాష్, శుభచంద్ర, బొమ్మయ్య, శ్రీరామ్ నాయక్ తదితరులు ఉన్నారు.

మండల విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్న మక్బుల్

తనకల్లు, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:

మక్బుల్ అహ్మద్‌కు స్వాగతం పలుకుతున్న వైసిపి నాయకులు

సమావేశంలో మాట్లాడుతున్న మండల కన్వీనర్ మధుసూధన్‌రెడ్డి

మండల విస్తృత స్థాయి సమావేశాన్ని మండల కేంద్రంలో నిపొలం సిద్

03ATP15_03ATP15.qxd 15-02-2024 PM 11:24 Page 1

నగరానికి ఎన్ని నిధులు తెచ్చావు ఎమ్మెల్యే

- 20 రోజులుగా ప్రజలు నీటి కోసం పడుతున్న ఇబ్బందులు కనిపించలేదా..

- మరువకొమ్మ అవినీతి గురించి ప్రజలకు వివరించడానికి నేటి నుంచి ప్రజల్లోకి

అనంతపురం అర్బన్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

నగరాభివృద్ధి కోసం ప్రభుత్వం నుంచి ఎన్ని నిధులు తెచ్చావో.. చెప్పాలని కార్పోరేషన్ నిధులతో ఏటి నాలుగు రోడ్లు వేస్తే అది అభివృద్ధి కాదని మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి మీడియా సమావేశంలో ఎమ్మెల్యే వెంకటరామిరెడ్డిపై విమర్శల వర్షం కురిపించారు. గురువారం అనంతపురం అర్బన్ పార్టీ కార్యాలయంలో వైకుంఠం ప్రభాకర్ చౌదరి మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. నగరంలో ప్రజలు 20 రోజులుగా తీవ్రమైన నీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్నారని, ప్రజల సమస్యల నీకు పట్టదా అన్నా రు. మరువకొమ్మ మురికి కాలువ ఆధునీకరణకు రూ.18 కోట్ల 50 లక్షల నిధులు విడుదల చేయించి కాంట్రాక్టర్‌కు పనులు అప్పగిస్తే, వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే క ఆంట్రాక్టర్లను బెదిరించి టెండర్లు రద్దు చేసి మరొక కాంట్రాక్టర్‌తో పని ప్రారంభించారన్నారు. కమీషన్లకు కక్కుర్తి పడి కేవలం మూడు చోట్ల కల్వర్టులు నిర్మించడం అన్యాయమని, లక్ష్యానికి తూట్లు పొడు తున్నారని ఆరోపించారు. ఇందు కోసం గురువారం దీక్షకు ఇవ్వమని పోలీసులలో పర్మిషన్ అడిగితే ఇవ్వలేదన్నారు. అదే ఎమ్మెల్యే రోడ్లపైన ఎక్క డైనా సభలైనా పెట్టుకోవచ్చని, మేము పర్మిషన్లు అడిగితే ఇవ్వడం లేదన్నారు. ఈ నియంత పాలనపై ఉద్యమానికి మరువ కొమ్మ అవినీతి గురించి శుక్రవారం ఉదయం న ఉంచే ఇంటింటికి తిరిగి వివరిస్తామన్నారు.

నగరంలో అభివృద్ధి అంతా మేమే చేశాం : నగరంలో ఏదైనా అభివృద్ధి జరిగిందంటే గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే జరిగిందని, 91 కోట్ల రూపాయల నిధులతో 11 రిజర్వాయర్ల నిర్మాణం చేసి రెండు దశాబ్దాల వరకు నగరానికి నీటి సమస్య లేకుండా చేశామని, చిన్న పాటి మోటార్లు చెడిపోతే 20 రోజులుగా వాటిని రిపేరు చేయించలేని మీరు అభివృద్ధి చేశారా అంటూ ఎద్దేవా చేశారు. నగరంలో ప్రభుత్వ ఆసు పత్రిలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం లేదన్నారు. 120 కోట్లతో కేంద్ర ప్రభుత్వ నిధులతో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మిస్తే ఆసు పత్రిలో కనీస సౌకర్యాలు కల్పించలేని దద్దమ్మ ప్రభుత్వం మీదేన్నారు. కల్లూరు సుబ్బా రావు మ్యూజి యం, ఎన్టీఆర్ మార్గ్, సూర్య నగర్ రోడ్డు, హౌసింగ్ బోర్డు, జన్మబూమి రోడ్డు, సుభాష్‌రోడ్డు విస్తరణ, గుత్తిరోడ్డు విస్తరణ, నగరంలో వేలాది చెట్లు, విద్యుత్ సబ్ స్టేషన్లు ద్వాక్రా మహిళలకు భవనాలు, 13 రేషన్ కార్డులు ఇళ్ల పట్టాలతో పాటు అనేక అభి వృద్ధి కార్యక్రమాలు, చేశామని, మీ ప్రభుత్వ నాలుగు సంవ త్సరాల 11 నెలల పాలనలో ఎటువంటి అభివృద్ధి చేశారో చర్చకు సిద్ధమని, నగర అభి వృద్ధి అంతా మాతోసాధ్యమైంది అన్నారు. మరో రెండు నెలల్లో తెలుగుదేశ ంప్రభుత్వం అధికారంలోకి రానుందని, ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడును చేసుకొని, నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీతో పాటు, డంపింగ్‌యార్డు తరలించి, ప్రజల సమస్యలు పరిష్కరిస్తామన్నారు.

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి

రేపటినుండి శ్రీ కొండమీద వేంకటరమణస్వామి బ్రహ్మోత్సవాలు

బుక్కరాయసముద్రం ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

భక్తుల కోరికను తీర్చు కల్పతరువుగా అనాధరక్షకుడుగా ఆర్తత్రాణ పరాయణు డుగా వెలసినస్వామియే ఈ కొండమీదరాయుడు,కొండలలో నెలకొన్న కోనేటి రాయుడు ఆ తిరుమల శ్రీనివాసుడు దేవరకొండ పై నెల కొన్న కోనేటిరాయుడు ఈ కొండమీదరాయుడు.అనేక వందల సంవత్స రాల నుండి ఈ స్వామికి ఉత్సవములు నిత్యపూజలు జరుగుతున్నట్లు స్థానిక ప్రజల వలన తెలుస్తుంది.అనంతపురం జిల్లాకు కూతవేటు దూరంలో మండల కేంద్రమైన బుక్కరా యసముద్రం గ్రామానికి సూమారు రెండు కిలోమీటర్ల దూరంలో దేవరకొండ ఉంది ఈ దేవరకొండ శిఖరభాగాన పుట్టశిలకే వెలసిన స్వామి కొండమీద రాయుడు.శ్రీ లక్ష్మి సహిత వేంకటేశ్వ రుడే కొండమీద నెలకొన్నాడు.కాబట్టి కొండమీదరాయుడుగా భక్త జనావళి చేత పూజింపబడుతున్నాడు.శ్రీవారికి యేటేట రథోత్సవం ఇతర ఉత్సవా దులు దాదాపు తొమ్మిది రోజులు జరుగుతాయి.ప్రతి సంవత్సరం మాఘ శుద్ద పౌర్ణమిరోజున రథోత్సవం జరుగుతుందిం.మాఘ శుద్ద అష్టోమి నుండి బహుళ విధియ వరకు ఒక్కొక్కరోజు ఒక్కొక్క వాహనం పై అధిరోహింపచేసి స్వామి వారి ఉత్సవ విగ్రహాన్ని ఊరేగిస్తాస్తారు. స్వామివారిచరిత్ర...పూర్వం ఈ దేవరకొండమీద గార్గేయ మహర్షి తపస్సు చేసినాడనీ ఆయన నిరంతరం తప:ఫలముగా శ్రీ వెంకటేశ్వరస్వామి ప్రత్యక్షమై ఆయన కోర్కెలను తీర్చినాడనీ,ఈ కొండమీదనే స్థిరంగా నిలచిపోయినాడనీ ప్రతీతి శిలారూ పంలో ఉన్నస్వామి భక్త పరాధీనుడుగా మనకు నిరంతరం సాక్షాత్కరి స్తున్నట్లు కనిపిస్తుంది. స్వామివారి వేంచేసి ఉండే స్థలానికి వెనుక వైపున ఒక గుహవుంది.ఈ గుహ ప్రదేశద్వారాం చిన్నగా మొదట కనిపించినా రానురాను చాలా విశాలంగా వుం ది.ఆ ప్రదేశ మంతగా మిక్కిలి కాంతివంతగా విరాజిల్లుతూందని చెబుతారు.శ్రీవారికి మాఘమాసాన తొమ్మిదిరోజులు జరిగే ఉత్సవాల్లో మొదటి రోజు ఉత్సవ విగ్రహాలను దేవరకొండ పైకి తీసుకెళుతారు అక్కడే గార్గేయ గృహంలోని మూలవిరాటుతోపాటు శ్రీవారికి పుణ్యాహవనం,ధ్వజా రోహణం,అంకురార్పణం నవకలశ స్థాపనం చేసిన తరువాత సాయింకాలం వారిని బుక్కరాయసముద్రం గ్రా మానికి తీసుకొస్తారు. బ్రహ్మోత్స వాల్లో మొదటిరోజు ఫిబ్రవరి 17 మాఘ శుద్ద అష్టమిన ఉత్సవ విగ్ర హాలను దేవర కొండపైకి తీసుక పో తారు.18న శ్రీవారికి పుణ్యాహవా చనం, అంకురార్పణ,ధ్వజారో హణం చేసిన తరువాత సా యింత్రం బుక్కరాయస ము ద్రం గ్రామంలో శ్రీవారు పు ష్ప పల్లకి సేవ నిర్వహించి గ్రామంలో పురవీదులగుండా ఊరేగిస్తారు.19న సింహ వాహనం,20శేషవాహనం,21 హనుమద్వాహనం,22 గరుడ వాహనం,23 శ్వేతగజవాహనం,24 రథోత్సవం,25 అశ్వవాహనం,26 హంసవాహనం పై ఊరేగి తీర్థవాది వసంతోత్సవంతో బ్రహోత్సవాలు ముగుస్తాయి.

దేవరకొండపై గుహలో వెలసిన శ్రీ కొండ మీదరాయుడు, శ్రీవారి ఉత్సవ విగ్రహాలు

ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి

అనంతపురం, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త బ్యూరో

ఆంధ్రప్రదేశ్ ఉద్యోగ, ఉపాధ్యాయ పెన్షనర్ల ఐక్య కార్యచరణ సమితి (ఎపిజెఎసి) పిలుపు మేరకు ఈ రోజు భోజన విరామ సమయంలో నల్ల బాడ్జెస్ ధరించి నందలపాడు ప్రాథమికోన్నత పాఠశాల ఎందు నిరసన తెలి యజేయడం జరిగింది. ఈ నిరసన కార్యక్రమము సందర్భంగా ఆంధ్రప్ర దేశ్ టీచర్స్ ఫెడరేషన్ పూర్వ అధ్యక్షుడు రఘురామిరెడ్డి మాట్లా డుతూ.. పిల్లల చదువు కసమనో, పిల్లల పెళ్లిళ్ల కోసం అనో ప్రావిడెంట్ ఖాతాలో దాచుకున్న మా సొమ్మును మాకు ఇమ్మని అడుగుతున్న సరిఅయిన సమయంలోని చెల్లించకుండా కాలయాపన చేయడం సరి అయినది కాదని ప్రావిడెంట్ ఫండ్, డిఏ, సరెండర్ లీవ్, ఏపిజిలై, 11వ వేతన సవరణ బకాయిలు త్వరలో చెల్లిస్తామని గతములో మాట ఇచ్చి చెల్లించకపోవడం వల్లనే ఈ రోజు నిరసన తెలుపుతున్నామని, ఇచ్చిన మాట మేరకు సిపిఎస్‌ను రద్దు చేసి తెచ్చిన జిపి ఎస్‌ని రద్దు చేసి పాత పెన్షన్ పునరుద్దరించాలని, పెరిగిన ధరలు మేరకు ఇంటరియం రిలీఫ్ 30 శాతం ఇవ్వాలని, విద్యా రంగానికి శాపంగా మారిన 117 ఉత్తర్వులను రద్దు చేయానలి, పోరాటాలు చేసి రద్దుచేయించుకున్న అప్రెంటిస్ విధానాన్ని తిరిగి ఇప్పుడు ఉపాధ్యాయుల నియామకం ఉత్తర్వులలో తిరిగి ప్రవేశ పెట్టడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని ఈ సమస్యలును పరిష్కరించకపోతే త్వరలో పెద్ద ఎత్తున జిల్లాలో, 24వ తేదిన ఛలో విజయవాడ కార్యక్రమం చేపడుతామని ప్రభుత్వంనకు తెలిపిరి. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ తరుపున జయచంద్ర రామాంజినేయులు, సలీం, సుకుమార , ఉపేంద్ర లావణ్య, తారకమ్మ, మంజుల, సాయి లీల, దివ్యభారతి తదితరులు పాల్గొన్నారు.

.పత్రికలను విడుదల చేస్తున్న దృశ్యం

ఎంఈవో-2ల సమస్యలను పరిష్కరించాలి

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

జిల్లాలోని ఎంఈవో-2లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఎంఈవో-2 సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు లింగా నాయక్, జిల్లా అధ్యక్షులు భవాని శంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి నారపరెడ్డి, కోశాధికారి తిప్పేస్వామి ఆధ్వర్యంలో గురువారం నగరంలోని ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల డ్రామా హాల్‌లో ఆర్జేడీ వై.రాఘవరెడ్డిని కలిసి సన్మానం చేసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...జిల్లాలో ఎంఈవో-2 సంఘాన్ని 12 మం దితో ఏర్పాటు చేసి రాష్ట్రస్థాయికి పంపించామన్నారు. ప్రభుత్వ పథకాలు అమలు చేయడంలో ఎంఈవో-2లు కృషి చేస్తున్నారని, అందుకు జిల్లాలో అన్ని ప్రోగ్రాములలోనూ అగ్రస్థానంలో ఉండడమే నిదర్శనమన్నారు. ఇంతటి గురుతర బాధ్యతలను నెరవేరుస్తున్న ఎంఈవో-2లు జిల్లా వ్యాప్తంగా అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు. ఎంఈవో జాబ్ చార్ట్‌లో అకాడమిక్ విషయాలైన పాఠశాల విజిట్లు, ఇన్‌స్పెక్షన్లు కేవలం ఎంఈవో-1లకు మాత్రమే కేటాయించారన్నారు. స్కీములు మానిటర్ చేయ డం ఎంఈవో-2లకు కేటాయించడం జరిగిందన్నారు. కావున సమాన అధికా రులు సమాన బాధ్యతలు పెంచుతూ ఎంఈ వో-1, ఎంఈవో-2లకు రివైజ్డ్ జాబ్‌చార్ట్‌ను ప్రకటించాలన్నారు. ప్రస్తుతం ఎంఈవో-2 జీతాలు ఏడి -1 వ ద్ద, ఇతర సర్వీసు విషయాలు డీవైఈవోల వద్ద జరుగుతున్నాయన్నారు. అ లా కాకుండా డీఈవో వద్ద సర్వీసు విషయాలు కేటాయించి జీతాలు చేసు కరోవడానికి ఎంఈవో-2లకు సెల్ప్ డ్రాయింగ్ పవర్ ఇవ్వాలన్నారు. ఎం ఈవో-1 పోస్ట్ ఖాళీగా ఉంటే ఆ స్థానంలో అదే మండలానికి చెందిన ఎం ఈవో-2కు పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించాలన్నారు. అటెండెన్స్ యాప్‌లో ఎంఈవో-2ల లీవ్ అప్రూవల్ ఎంఈవో-1 వద్ద కాకుండా డీవైఈవో లేదా డీఈవోకు మార్చా లన్నారు. ఎంఆర్‌సి కేంద్రంలో రెండు గదులు ఉన్నప్పటికీ చాలా చోట్ల ఎంఈవో-2లకు ప్రత్యేక గది కేటాయించలేదన్నారు. కావున ఎంఈవో-1కి ఒక గది, ఎం ఈవో-2కి ఒక గది కేటాయించే లా ఉత్తర్వులు జారీ చేయాలని, ఎంఆర్‌సి సిబ్బందికి తగిన అకామిడేషన్ చూపించాలన్నారు. వివిధ పథకాల అమలు పూర్తిస్థాయిలో చేయాలంటే ఎంఆర్‌సి సిబ్బంది, సిఆర్పిల సహ కారం అవసరమని, అందు కోసం వారి జీతం క్లైమ్‌లో ఎంఈవో-1తో పాటు ఎంఈవో-2 సంతకం కూడా తప్పనిసరి చేయాలన్నారు. ఎంఈవో-2 పోస్ట్ నూతనంగా క్రియేట్ చేశారు కాబట్టి ఫర్నిచర్స్ వెంటనే ఏర్పాటు చేయాలన్నారు. ఎంఆర్సి గ్రాంట్‌ను త్వరగా మంజూరు చేయాలని, ఎంఆర్సి గ్రాంట్ అకౌంట్ హోల్డర్‌గా ఎంఈవో -1తోపాటు ఎంఈవో-2ను అకౌంట్ హోల్డర్ చేయాలన్నారు. ఎంఈవో-2లకు ఫీల్డ్ విజిట్‌కు గాను ఎఫ్‌టిఏ, జిల్లా స్థాయి మీటింగ్‌లకు వచ్చినప్పుడు టీఏ, డీఏలు వర్తింపుచేయాయలన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని పాఠశాలల్లోనూ అన్ని రకాల స్కీములను తమ జాబ్‌చార్ట్ మేరకు నిర్వర్తిస్తామని, తమ న్యాయమైన సమస్య లను వెంటనే పరిష్క రించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో-2 సంఘం నాయకులు పాల్గొన్నారు.

ఆర్జేడీని సన్మానిస్తున్న ఎంఈవో-2 సంఘం నాయకులు

ప్రజాసంక్షేమం అభివృద్ధే మా లక్ష్యం

- ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డి

- ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డిని సన్మానించిన దేవరపల్లి గ్రామస్థులు

పామిడి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

ప్రజాసంక్షేమం అభివృద్ధే మా లక్ష్యం అని ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డి పేర్కొన్నారు. మండల పరిదిలోని దేవరపల్లి గ్రామంలో స్మశాన వాటికకు సరైన రహదారి లేకపోవటంతో ప్రజల ఇబ్బందులను గుర్తించిన ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డి ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి ఆదేశాల మేరకు మండల పరిషత్ నిధులను వెచ్చించి రహదారిని ఏర్పాటు చేయటంపై హర్షం వ్యక్తం చేసిన గ్రామస్థులు గురువారం మండల పరిషత్ కార్యాలయంలోని ఎంపీపీ చాంబర్ నందు అయనకు కృతజ్ఞతలు తెలియజేస్తూ ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డి మాటాడు తూ రాష్ట్రాభివృద్ధి ప్రజాసంక్షేమమే లక్ష్యంగా ముందుకెళ్తూ సంక్షేమానికి కేరా ఫ్ అడ్రస్‌గా నిలుస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి, గుంతకల్లు ఎమ్మె ల్యే వై.వెంకట్రామిరెడ్డి ఆశయాలకు అనుగుణంగా మండలాన్ని అభివృద్ధి చేస్తూనే ప్రజాసంక్షేమానికి పాటుపడుతున్నామని తెలిపారు. వైసీపీ రూరల్ కన్వీనర్ పాళ్యం నారాయణరెడ్డి మాట్లాడుతూ రాబోవు ఎన్నికల్లో వైసీపీ విజయాన్ని ఎవ్వరూ ఆపలేరని అధినేత జగన్మోహన్‌రెడ్డి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా వై.వెంకట్రామిరెడ్డి మరోసారి గుంతకల్లు ఎమ్మెల్యేగా పదవీ బాధ్యతలు చేపట్టడం తద్యంఅన్నారు. దేవరపల్లి గ్రామానికి చెందిన నాగేష్ మాట్లాడుతూ దేవరపల్లి గ్రామంలో స్మశాన వాటికకు సరైన రహదారి లేకపోవటం కారణంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని రహదారిని ఏర్పాటు చేయించాలని మేము కోరిన వెంటనే స్పందించిన ఎంపీపీ భోగాతి మురళీ మోహన్‌రెడ్డి మండల పరిషత్ నిధులు రూ.2లక్షలను వెచ్చించి స్మశాన వాటిక రహదారికి గుండా ఏపుగా పెరిగిన ముళ్ళ కంపలను తొలగించి గ్రావెల్ వేయించి రహదారిని ఏర్పాటు చేసి 30 ఏళ్ళ గ్రామస్థుల కళను సాకారం చేయటం సంతోషించదగ్గ విషయం అని అందుకు మేమంతా వారికి రుణ పడి ఉంటామన్నారు. ఈకార్యక్రమంలో వైస్ఎంపీపీ కాయల మహేష్, ఎద్దులపల్లి వీరాంజనేయులు, దేవరపల్లి గ్రామస్థులు చంద్రశేఖర్, ఆదినారాయణ, రమేష్, ఓబయ్య, సూర్యనారాయణ, నాగరాజు, చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీపీ భోగాతి మురళీ మోహన్‌రెడ్డిని దేవరపల్లి గ్రామస్థులు

ఘనంగా రేడియో రైతు దినోత్సవం

అనంతపురం కలెక్టరేట్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

అనంతపురంలో రేడియో రైతు దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ ఆవరణలో వ్యవసాయానికి సంబంధించిన స్టాళ్లను ఏర్పాటు చేసి రైతులకు అవగాహన కల్పించారు. స్థానిక కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో గురువారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఆకాశవాణి కేంద్రం ప్రోగ్రాం అధికారి నాగేశ్వర్‌రెడ్డి అధ్యక్షత వహించారు. ముఖ్యఅతి థులుగా జిల్లా వ్యవసాయధశాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, ఏపిఎంఐపి పిడి ఫిరోజ్‌ఖాన్, ఉద్యానశాఖ డిడి రఘునాథరెడ్డి, పశుసంవర్ధకశాఖాధికారి డాక్టర్ సుబ్రమణ్యం, ప్రాంతీయ పట్టణ పరిశోధన సంస్థ శాస్త్రవేత్త డాక్టర్ కెపి కిరణ్‌కుమార్, కళ్యాణదుర్గం కెవికె ప్రోగ్రాం కో ఆర్డినేటర్ డాక్టర్ సి. రాధకుమారి, డాట్ సెంటర్ కో ఆర్డినేటర్ డాక్టర్ రామసుబ్బయ్య, రేకుల కుంట వ్యవసాయ పరిశోధనా స్థానం శాస్త్రవేత్త డాక్టర్ పవన్‌కుమార్‌రెడ్డి, కెవికె రెడ్డిపల్లి శాస్త్రవేత్త డాక్టర్ కిషోర్‌రెడ్డి, శ్రీసత్యసాయి జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ రమణారెడ్డి, వ్యవసాయ సలహా మండలి సభ్యుడు అలమూరు సుబ్బారెడ్డి, ఆర్డీటి హార్టికల్చర్ సలహాదారు నాగేశ్వర్‌రెడ్డి, అభ్యుదయ రైతులు హొన్నురమ్మ, విజయభాస్కర్‌రెడ్డి, వివిధ ప్రాంతాలకు చెందిన రైతులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. జిల్లా వ్యవసాయశాఖ జెడి ఉమా మహేశ్వరమ్మ జ్యోతిప్రజ్వలన చేసి కార్య క్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆకాశవాణి ప్రోగ్రాం అధికారి నాగేశ్వర్‌రెడ్డి మాటాడుతూ రైతులకు వ్యవ సాయంపై అవగాహన పెంచడం, వ్యవసాయ రంగంలో వస్తున్న కొత్త విధానాలను తెలియచెప్పటం తక్కువ పెట్టుబడులతో అధిక ఉత్పత్తిని సాధించేందుకు రూపొందించిన వైజ్ఞానిక వ్యవసాయం గురించి ప్రచారం చేయడం ప్రతి ఏటా ఫిబ్రవరి 15వ తేదీన రేడియో దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా రైతులు అడిగిన సందేహాలను శాస్త్రవేత్తలు నివృత్తి చేశారు. ఇందులో భాగంగా ఉత్తమ రైతులను, వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన అధికారులను శాలువా, మెమొంటో, ప్రశంసా పత్రాలతో సన్మానించారు.

మాట్లాడుతున్న అధికారి

హాజరైన రైతులు, అధికారులు

ఎస్టీ సెల్ అధికార ప్రతినిధిగా సాకే చిరంజీవి నియామకం

అనంతపురం సిటీ, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

వైఎస్ఆర్‌సిపి ఎస్టీ సెల్ విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధిగా సాకే చిరంజీవి నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ రాష్ట్ర కమిటీ గురువారం ఉత్తర్వులు జారీచేశారు. వైకాపా ఆవిర్భావం నుంచి పార్టీ అభ్యున్నతి తోపాటు ఎస్టీల బలోపేతం కోంస సాకేచిరంజీవి చేస్తున్న సేవలను గుర్తించి రాష్ట్ర అధికార ప్రతినిధిగా పార్టీ అధిష్టానం నియమించింది. తన నియామకానికి కృషి చేసిన అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, సహకరించిన మార్కెట్‌యార్డు వైస్‌చైర్మన్ ఓబిరెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు నేతలు ఆయనను అభినందించారు.

సాకే చిరంజీవి

సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయండి

- ఏపి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు డి.చిన్నప్ప యాదవ్

శింగనమల, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

నేడు శ్రమ జీవుల హక్కుల కోసం జరిగే సార్వత్రిక బంద్‌ను విజయవంతం చేయాలని ఏపి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు డి.చిన్నప్ప యాదవ్ పేపర్కొ న్నారు. గురువారం మండల పరిధిలోని శింగనమల, సలకం చెరువు, రాచేపల్లి, నిదనవాడ, తరిమెల కల్లుమడి, ఇల్లూరు, కల్లూరు గ్రామాల్లో కర పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వా మినాథన్ కిమటీ సిఫార్సులను అమలు చేయాలని, రైతులు పండించిన పంటలకు మద్దతు ధర ప్రకటించాలని పంటల భీమాను వెంటనే రైతులకు అందించాలని, రైతులు తీసుకున్న రుణాలనురద్దు చయోలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్షులు మధుయాదవ్; మం డల అధ్యక్షులు భయన్న, రామసుబ్బారెడ్డి, చౌడప్ప, చెన్నప్ప, తాతయ్య, సుంకన్న, నల్లప్ప, మసూద్‌వలి, దుబ్బన్న, దైవయత్నం, చంద్రుడు, నాగరా జు తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలను పంపిణీ చేస్తున్న దృశ్యం

అనంతలో అట్టహాసంగా మొక్కల పండుగ

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

అనంతపురం రూరల్ పరిధిలోని నందమూరి నగర్ ప్రాంతాలలో శ్రీజీ ప్రకృతి ధర్మపీఠం ట్రస్ట్, అనంతపురం ఆర్ట్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్- 3 వారి సంయుక్త ఆధ్వర్యంలో వారం రోజులపాటు నిర్వహించిన ప్రత్యేక క్యాంపులో భాగంగా రోజుకు ఒక కార్యక్రమం చొప్పున ప్రకృతి ఉపయోగపడే కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా 7వ రోజు 500 మొక్కలను నాటారు. ఈ కార్యక్ర మంలో ముఖ్య అతిథిగా అనంతపురం ఆర్ట్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్లు జయలక్ష్మి, బాలాజీ నాయక్ సుధాకర్, రామకృష్ణ, శ్రీజీ ప్రకృతి ధర్మపీఠం ట్రస్టు కోఆర్డినేటర్ వెంకటేష్‌తోపాటు స్థానిక ప్రజా ప్రతినిధులు, పెద్ద ఎత్తున విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ.. ఇంత పెద్ద ఎత్తున కార్యక్రామనికి శ్రీకారం చుట్టిన శ్రీప్రకృతి ధర్మపీఠం ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ శ్రీజి శ్రీనివాస్ వారికి కృతజ్ఞతలు తెలిపారు.

మొక్కలు నాటుతున్న దృశ్యం

శ్రీ లక్ష్మి, నరసింహస్వామి దేవస్థానము

పెన్నహోబిలం గ్రామం, ఉరవకొండ మండలం, అనంతపురం జిల్లా

సీల్డ్ టెండర్ ప్రకటన

పై దేవస్థానమునకు అన్నదానమునకు సరుకులు, కూరగాయలు, గ్యాస్, రూములకు ఫినాయిల్, ఆసిడ్, బ్లీచింగ్ పౌడర్ మరియు దేవస్థానమునకు కావలసిన పూలు, పూలహారాలు, తోమాలలు మొదలగునవి 01-03-2024 నుండి 28-02-2025 వరకు సరఫరా కొరకు సీల్డ్ టెండర్లు ఆహ్వానించబడుచున్నవి. ఆసక్తి కలవారు సంబంధించిన టెండరు షెడ్యూలు కొరకు 236/-లు (రూ.200+18% GST 36/-)లు చెల్లించవలసియుండును. సీల్డ్ టెండరు షెడ్యూలు కొరకు తేది: 16-02-24 నుండి 22-02-24 వరకు దరఖాస్తు చేసుకొనవలెను. దరఖాస్తు చేసుకున్న వారికి మొత్తము టెండరు షెడ్యూలు జారీ చేయబడును. టెండరు షెడ్యూలు తీసుకున్న వారు 23-02-24 తేది శుక్రవారం సమయం మధ్యాహ్నం గం. 03.00 ఏర్పాటు చేయబడిన టెండరు బాక్స్ నందు కవర్స్ వేయవలెను. అదే రోజు మధ్యాహ్నం గం. 03.30 టెండరు బాక్స్ తెరుచబడును. ఇతర వివరములకు సెల్ నెం.9966679690.

సం/- కె.విజయ్‌కుమార్, కార్యనిర్వహణాధికారి

ఎస్సీ, ఎస్టీ హెచ్ఎం, ఎంఈఓల సమస్యలు పరిష్కరించాలి

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

ఎస్సీ, ఎస్టీ హెచ్ఎం, ఎంఈఓల సమస్యలను పరిష్కరించానలి ఎస్సీ, ఎస్టీ హెచ్ఎం, ఎంఈఓ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తార చంద్రనాయక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గురుప్రసాద్ ఆధ్వర్యంలో గురువారం ఆర్జెడి వై.వీర రాఘ వరెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. డివైఈఓ, డైట్ లెక్చరర్ పదో న్నతులలో కామన్ సీనియారిటీ ఆధారంగా హెచ్ఎంలకు, ఎంఈఓలకు పదోన్నతులు కల్పించాలని, జిల్లా విద్యా శాఖ, సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో జరుగుతున్న అన్ని రకాల పరీక్షల డ్యూటీలు, ప్యానల్ ఇన్స్ ఫెక్షన్‌లు, సైన్స్ సెంటర్ వారి కార్యక్రమాలు, సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో నడిచే విధంగా కార్యక్రమాలలో ఎస్సీ, ఎస్టీ, హెచ్ఎం, ఎంఈ ఓలకు తగిన ప్రాధాన్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ, హెచ్ఎం, ఎంఈఓ సంఘం నాయకులు పాల్గొన్నారు.

ఆర్జెడికి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

వైసీపీ ప్రభుత్వంలో నాయీబ్రాహ్మణులకు అన్యాయం

అనంతపురం అర్బన్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

వైసీపీ ప్రభుత్వం నాయీబ్రాహ్మణులకు చేసింది ఏమీ లేదని రాష్ట్ర నాయీబ్రాహ్మణ సాధికార సమితి అధ్యక్షులు వైద్యం శాంతారామ్ పేర్కొన్నారు. గురువారం నగరంలో మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్‌చౌదరి ఆదేశాల మేరకు నగరంలోని పలు షాపులను పరిశీలించి జగన్ ప్రభుత్వం నాయీబ్రాహ్మణులకు చేసిన మోసాలు గురించి వివరించారు. అదే విధంగా ఆదరణ పథకం రద్దు, కార్పోఏషన్ రుణాలు రద్దు, నాయీబ్రాహ

04ATP15_04ATP15.qxd 15-02-2024 PM 11:27 Page 1

జగన్ ప్రభుత్వానికి ఓటు ద్వారా బుద్ధి చెబుదాం.. నారా భువనేశ్వరి

- మహిళలంతా స్వయం శక్తితో ఎదగాలి..నారా భువనేశ్వరి

- మడకశిర నియోజకవర్గంలో నారా భువనేశ్వరికి అడుగడుగున మహిళల నీరాజనం

మడకశిర టౌన్, ఫిబ్రవరి 15 ప్రభతవార్త

రాబోతున్న ఎన్నికల కురుక్షేత్రంలో ఓటే ప్రజల ఆయుధమని తెలుగుదేశం అధినేత చంద్రబాబు సతీమణి భువనేశ్వరి అన్నారు. ఓటర్ల జాబితాలో పేర్లు గల్లంతై పోతున్నాయని ప్రతి ఒక్కరు తమ ఓటును పరిశీలించుకోవాలని సూచించారు. వచ్చే ఎన్నికల్లో తెలు గుదేశం పార్టీని గెలిపించడం కోసం అంద రూ ఓటుతో సిద్ధం కావా లని నారా భువనేశ్వరి పిలుపునిచ్చారు. చంద్ర బాబును అక్ర మంగా అరెస్టు చేసినప్పుడు ప్రజలు చూసిన అభిమానాన్ని ఊపిరి ఉన్న ంత వరకు మర్చిపోనని పేర్కొన్నారు. మడకశిర నియోజకవ ర్గంలోని గుడి బండ మండలం దిన్నె హట్టిలో మృతి చెందిన టిడిపి కార్యకర్త ముత్తప్ప కుటుంబాన్ని భువనేశ్వరి పరామర్శించారు. మూడు లక్షల రూపా యల ఆర్థిక సహాయం అందజేశారు. మడకశిర నియోజక వర్గంలో రైతులు, రైతుకూలీ పని చేసే మహిళలతో భువనేశ్వరి నిర్వహించిన ముఖా ముఖికి పెద్ద ఎత్తున స్పందన వచ్చింది. రాష్ట్ర తేదేపా ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి మహి ళలు, పెద్ద ఎత్తున తరలివచ్చారు. రైతులు, మహిళలు నియోజకవర్గం లో పరిశ్రమలు లేక ఏ విధంగా నష్టపోతున్నారో తనకు బాగా తెలుసని భువనేశ్వరి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మహిళలకు భువనేశ్వరి గుండె నిండా ధైర్యం నింపారు. చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుతో గుండె పోటుతో మృతి చెందిన నలుగురు టిడిపి కార్యకర్తల కుటుంబాలను భువ నేశ్వరి పరామర్శించారు. ఒక్కొ కుటుంబానికి మూడు లక్షల రూపాయల ఆర్థిక సహాయం చెక్కును ఆమె అందించారు. అనంతరం నారా భువనేశ్వరి గురువారం మడకశిర నియోజకవర్గం గుడిబండ మండలం దిన్నె హట్టి గుండె పోటుతో మృతి చెందిన టిడిపి కార్యకర్త ముత్తప్ప కుటుం బంను పరా మర్శించి ఆ కుటుంబానికి మూడు లక్షల రూపాయల చెక్కును ఆమె అందజేశారు. అనంతరం పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్‌లో నారా భువనేశ్వరికి స్వాగతం పలుకుతూ గతంలో తెలుగుదేశం పా ర్టీ ప్రభుత్వంలో

రాలీలో ప్రసంగిస్తున్న నారా భువనేశ్వరి

రాలీలో ప్రసంగిస్తున్న నారా భువనేశ్వరి

భీమా మిత్రులుగా విధులు నిర్వర్తించిన ఐదు మం డలాల లతా రాణి, పూర్ణిమ తదితరులతో కలిసి సిపిఐ పార్టీ ఇన్‌చార్జ్ పవిత్ర భీమా మిత్రల డిమాండ్ల వినతి పత్రాన్ని నారా భువనేశ్వరికు అందజేశా రు. ఈ కార్యక్రమంలో సత్య సాయి జిల్లా అధ్యక్షుడు పార్థసారథి, రాష్ట్ర తేదేపా ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, మాజీ పరి టాల సునీత, మడకశిర నియోజకవర్గం అబ్జర్వర్ పార్థసారథిరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, రాష్ట్ర కార్యనిర్వ హక కార్యదర్శి రాధాకృష్ణ, పట్ట ణ మండల కన్వీనర్లు మద్దనకుంటప్ప, దాసిరెడ్డి కుమార స్వామి, లక్ష్మి నారాయణ, మనోహర్, సత్యసాయి జిల్లా మైనార్టీ అధ్యక్షులు భక్తర్, ఎసీ స్సెల్ జిల్లా అధ్యక్షుడు మంజునాథ్, జిల్లా కురుబ సంఘం అధ్యక్షులు గోవిం దప్ప, నాయిబ్రా హ్మణ జిల్లా అధ్యక్షుడు రామాంజినేయులు, కౌన్సిలర్లు రా జా, శ్రీనివాసులు, హనుమంత ఉమాశంకర్, కళ్లుమరి సర్పంచు నాగ రాజు, రామాంజినేయులు, మాజీ సర్పంచు చంద్రప్ప, సీనియర్ నాయ కు లు ఓబులేసు, మాధవ రాజు, రామాంజి నేయులు, మాజీ సర్పంచు చం ద్రప్ప, సీనియర్ నాయకులు ఓబు లేసు, మాధవరాజు, డాక్టర్ కృష్ణ మూ ర్తి, మాజీ సర్పంచు జైపాల్, మహిళలు నాయకులు, కార్యకర్తలు, యువత తదితరులు పాల్గొన్నారు.

మహిళాభివృద్ధిలో ఏపి దేశానికి ఆదర్శం... మెట్టు గోవిందరెడ్డి

డి.హీరేహాళ్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

మహిళాభివృద్ధిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలిచిందని రాయదుర్గం వైకాపా సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి అభిప్రాయం వ్యక్తం చేశారు. సోమవారం డి.హీరేహాళ్ మండల కేంద్రంలో వెలుగు ఏసీ గంగాధర్ ఆధ్వర్యంలో సర్పంచ్ లక్ష్మి అధ్యక్షతన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించిన వైయస్ఆర్ ఆసరా పథకం కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. ఈ నేపథ్యంలలో ఆయన మాట్లాడుతూ ఏపిలో తెలుగుదేశం ఇతర ప్రతిపక్షాలతో పాటు ఎల్లో మీడియా నిత్యం ప్రభుత్వంపై తప్పుడు ప్రచారాలు చేస్తూ ప్రజలను మభ్యపెడుతున్నారని విమర్శించారు. ప్రజలకు సంక్షేమ పథకాలు అందజేయాలని సీఎం జగన్‌మో హన్‌రెడ్డి ఎంతో పారదర్శకంగా నేరుగా వారి అకౌంట్లోకి నగదును బదిలీ చేస్తుంటే చూసి ఒర్చుకోలేని వారు అసత్య ప్రచారాలకు తెర లేపారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అభివృద్ధి లేదంటూ ఆరోపణలు చేస్తూ ప్రజలను పక్కదారి పట్టించాలని ఆలోచనతో ప్రతిపక్షాలు చేస్తున్న కుట్రలో ఇది భాగమని ఇంతకన్నా సిగ్గుచేటు ఏముంటుందని మెట్టు మండిపడ్డారు. అధికారం కోసం చంద్రబాబు లాగా జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలను మోసం చేయలేదని, ఎన్ని కష్టాలు ఉన్నా ఇచ్చిన మాట కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని ఆయన అన్నారు. డి.హీరేహాళ్ మండలంలో 718మహిళా సంఘాలకు 7039అక్కచెల్లెమ్మలకు నాలుగో ఏడాది కూడా డ్వాక్రా రుణమా ఫీకి రూ.5.09లక్షల రూపాయలను మహిళల ఖాతాల్లో ఒక్క రుణమాఫీకే జమ అయిందన్నారు. అనంతరం మెట్టు, ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి వైయస్ ఆర్ ఆసరా మెగా చెక్కును మహిళా సంఘాల సభ్యులకు అందజేశారు.

నేను చేసిన అభివృద్ధి కళ్లకు కనిపిస్తోంది..ఎమ్మెల్యే కాపు : రాయదుర్గం నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా తాను చేసిన అభివృద్ధి కళ్లకు కనిపిస్తున్నాయని క్షేత్రస్థాయిలో పరిశీలించవచ్చని ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి సమావేశం లో వివరించారు. నియోజక వర్గం లోని అన్ని మండలా ల్లో తాను నిర్మించిన తారు రో డ్లు, గ్రామాల్లో సిసిరోడ్లు, తా గునీ టి పథకాలు లాంటి అభి వృద్ధి పనులు చేస్తూ ప్రజలకు దగ్గరు ంటు ఎన్నో సేవా కార్యక్ర మా లు అందించానని ఆయన తెలి పారు. డి.హీరేహాళ్ మండలాని కి తాగునీరు అందించాలన్న సదుద్దేశంతో శ్రీరామిరెడ్డి తాగునీటి పథకం పనులు మధ్యలోనే ఆగాయని ప్రస్తుతం నియోజకవర్గానికి బాధ్యత వహిస్తున్న వ్యక్తులు సకాలంలో పనులు పూర్తిచేసి మండల ప్రజలకు తాగునీరు అందించాలని మెట్టును ఉద్దేశించి ఆయన అన్నారు. మరో రెండు రోజుల్లో మా భవిష్యత్తు ప్రణాళిక రూపొం దుతుందని కళ్యాణదుర్గం, రాయదురగం నియోజక వర్గాల్లో రాజ కీయ ప్రకంపనలు చోటు చేసుకుంటాయని ఎలాంటి మార్పులు అయినా చోటు చేసుకోవచ్చని విలేఖరులు అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానం ఇచ్చారు. వైకాపా సమన్వయకర్త మెట్టు, ఎమ్మెల్యే కాపు వర్గీయుల మధ్య సమావేశం వేదిక వద్ద గందరగోళ వాతా వరణం నెలకొని కాసేపు సమావేశం రసాభాసగా మారింది. పోలీసులు కలుగజేసుకొని ఇరు వర్గాల వారికి నచ్చజెప్పి ఇరు వర్గాల మధ్య చోటు చేసుకున్న వాదనల ను సద్దుమ నిగేలా పోలీసులు చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ జి.రఘునాథ్, తహసీల్దార్ బాల ఈశ్వర్‌రెడ్డి, ఐకెపి ఏపిఎం వీర నారప్ప, ఎంపిపి పవిత్ర, జడ్పిటిసి హనుమాబాను, వైకా పా మండల కన్వీనర్ వన్నూరుస్వామి, సర్పంచులు, ఎంపిటి సిలు, వైకాపా శ్రేణులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

మెగా చెక్కు పంపిణీ చేస్తున్న కాపు, మెట్టు పార్టీ శ్రేణులు

బావితరాలకు చిరస్మరణీయులు సంత్‌సేవాలాల్ - ఎమ్మెల్యే వైవిఆర్

గుత్తి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

బావితరాలకు చిరస్మరణీయులు, బంజారజాతిని సన్మార్గమార్గంలో నడిపించేందుకు సంత్‌సేవాలాల్ మహారాజ్ చేసిన కృషి ఎనలేనిదని ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. సేవాఘడ్‌లో 285వ జయంతి ఉత్సవాల ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయం అభివృద్ధికి 2 లక్షల రూపాయలు ప్రకటించారు. ప్రభుత్వం అధికారి ంగా ఉత స్సవాలు నిర్వహించేందుకు జిఒ జారీ చేయడం హర్షనీయమన్నారు. బంజారాల ఆరాధ్యదైవం జన్మస్థలం తమ నియోజకవర్గంలో వుండడం తమ అదృష్టంగా భావిస్తున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. అంతకుమునుపు 101 మంది కన్యలచే శ్రీజగదాంబమాత, సేవాలాల్‌కు అభిషేకాలు నిర్వహించారు. తోలారం గుర్రంపై స్వామి గ్రామోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ అధ్యక్షులు జగన్నాథరావు చేత మహాభోగ్ కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్‌టి కమీషన్ సభ్యులు పడిత్యా శంకర్ నాయక్, జెడ్‌పి సిఇఒ వైఖోమ్‌నిదియాదేవి, టిటిడి బోర్డు సభ్యులు అశ్వర్థ నాయ క్, కేశవనాయక్, రవీంద్ర నాయక్, రవినాయక్, తది తర ట్రస్ట్ భ్యులు పాల్గొన్నారు. ఎలాంటి అవాంచనీయ సంఘ టనలు సంఘటనలు జరగకుండా డిఎస్‌పి భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో సిఐ వెంకటరామిరెడ్డి, ఎస్ఐ రాజశేఖర్‌రెడ్డిలు బందోబస్తు నిర్వహించారు.

ఉత్సవాల్లో ఎమ్మెల్యే వైవిఆర్ మాట్లాడుతున్న దృశ్యం

సేవామూర్తులు వాలంటీర్లు

- జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ - వాలంటీర్లు మరింత బాగా పనిచేయాలి

- జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్

అనంతపురం కలెక్టరేట్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

గుంటూరు జిల్లా ఫిరంగిపురంలో గురువారం వరుసగా 4వ ఏడాది వాలంటీర్లకు అభినందన కింద ఉత్తమ గ్రామ, వార్డు సచివాలయం వాలంటీర్లకు సేవా మిత్ర, సేవారత్న, సేవావజ్ర అవార్డులను ప్రదానం చేసే కార్య క్రమంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాల్గొన్నారు. అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో నిర్వహించిన వాలంటీర్లకు అభినందన జిల్లా స్థాయి కార్య క్రమంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ నదీమ్‌అహ్మద్, ఆర్టీసి జోనల్ చైర్‌పర్సన్ మంజుల, ఏడిసిసి బ్యాంకు చైర్‌పర్సన్ లిఖిత, నగర పాలక సంస్థ కమీషనర్ మేఘస్వరూప్, ఏపి అర్బన్ ఫైనాన్స్ డైరెక్టర్ టి.లక్ష్మి, డిఎల్‌డిఒలు ఓబుళమ్మ, శంకర్, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు ఆలమూరు సుబ్బారెడ్డి, గ్రామ, వార్డు వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ వాలంటీర్లు సేవామూర్తులని పేర్కొన్నారు. గాంధీజీ కలలు గన్న గ్రామ స్వరాజ్యాన్ని ముఖ్యమంత్రి జగనన్న సాధించారన్నారు. నవరత్నాలు, సంక్షేమ పథకాలైన అమ్మఒడి, జగనన్నతోడు, చేయూత తదితర పథకాలను పేద, మధ్యతరగతి ప్రజల వద్దకు వాలంటీర్లు తీసుకెళుతున్నారన్నారు. వాలంటీర్లు చేస్తున్న సేవ ఎంతో గొప్పదన్నారు. కరోనా లాంటి విపత్కర పరిస్థితుల్లో ఎంతో సేవ చేశారన్నారు. అభివృద్ధి కార్యక్రమాలతో పక్క రాష్ట్రాలు సైతం మన రాష్ట్రం వైపు చేసేలా జగనన్న పరిపాలన సాగిస్తున్నారన్నారు. వాలంటీర్లు చేస్తున్న సేవకు గుర్తింపుగా సేవామిత్ర, సేవారత్న, సేవావజ్ర పురస్కారాలు ప్రదానం చేయడం జరుగుతోందన్నారు. ముఖ్యమంత్రి జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకోవాలన్నారు. అనంతరం జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్ మాట్లాడుతూ వాలంటీర్లు మరింత బాగా పనిచేయాలన్నారు. వాలంటీర్లు చేసిన పని ఎవరు చేయలేరని కరోనా లాంటి సమయంలో ప్రజలకు ఎంతో సేవ చేశారన్నారు. వాలంటీర్లు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, కార్య క్రమాలను ప్రజల్లోకి తీసుకెళుతున్నారన్నారు.

సేవా మిత్రా, సేవారత్న, సేవావజ్ర అవార్డుల ప్రదానం : ఈ సందర్భంగా సేవా మిత్రా, సేవారత్న, సేవావజ్ర అవార్డులను జెడ్‌పిచైర్‌పర్సన్, జాయింట్ కలెక్టర్, తదితరులు ప్రదానం చేశారు. జిల్లాలో మొత్తం 17 కోట్ల 25 లక్షల 80 వేల రూపాయలను అవార్డుల కింద వాలంటీర్లకు అందచేశారు.

మాట్లాడుతున్న జెడ్‌పిచైర్‌పర్సనర్ గిరిజమ్మ

ఉపాధ్యాయుల గౌరవాన్ని పెంచేలా విద్యా బోధనలు చేయండి

టీచర్లను ఎంఈవోలు, హెచ్‌ఎంలు నిత్యం పర్యవేక్షణ చేయాలి - విద్యా కార్యక్రమాలపై పూర్తిగా అవగాహన పెంచుకోండి - పదో తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత శాతం పెంచేలా చర్యలు తీసుకోండి - డీవైఈవో, ఎంఈఓలు, హెచ్‌ఎంలు, ప్రిన్సిపాల్స్‌లకు ఆర్జేడీ ఆదేశం

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

ఉపాధ్యాయులు తమ గౌరవాన్ని పెంచేలా విద్యా బోధనలు చేయాలని, టీచర్లను నిత్యం పర్యవేక్షణ చేయాలని డీవైఈవోలు, ఎంఈవోలు, హెచ్‌ఎంలు, ప్రిన్సిపాల్స్‌ను పాఠశాల విద్యాశాఖ ఆర్జేడీ వై.రాఘవరెడ్డి ఆదేశించారు. గురువారం నగరంలోని ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల డ్రామా హాల్‌లో జిల్లా విద్యాశాఖ, పరీక్షల విభాగం ఆధ్వర్యంలో పదో తరగతి పరీక్షలపై జిల్లాలోని ఎంఈవో-1, ఎంఈవో-2, అన్ని ప్రభుత్వ యాజమాన్య స్కూల్స్ హెచ్‌ఎంలు, ప్రిన్సిపాల్స్‌తో ఆర్జేడీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆర్జేడీ వై.రాఘవరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ....మీ అందరిలో నాయకత్వ లక్షణాలున్నాయని, టీచర్ల కంటే మీపై ఎక్కువ బాధ్యత ఉందన్నారు. ప్రతి ఒక్కరు ఎన్ఈపిపై అవగాహన పెంచుకోవాలన్నారు. ఐఎఫ్‌పి ఫ్యానల్స్‌లో బోధనలు చేయాలన్నారు. ప్రతి టీచర్ లెసన్ ప్లాన్ రాసేలా ఎంఈవోలు, హెచ్‌ఎంలు చర్యలు తీసుకోవాలన్నారు. నా అడ్మినిస్ట్రేషన్ చాలా వేరుగా ఉంటుందని, చదువు విషయంలో ఎవరు నిర్లక్ష్యం చేసినా చర్యలు తప్పవని హెచ్చరించారు. సమాజాన్ని మార్చే శక్తి టీచర్లపైనే ఉందన్నా రు. మీ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఎందుకు చదివించడం లేదో మీకు మీరే ప్రశ్నించుకోవాలన్నారు. మీరంతా విద్యను ముందుకు తీసుకెళ్ళే నాయకులని, దీనికి సమాధానం వెతికితే మంచి నాయకులు అయినట్లేనన్నారు. పరిస్థితులు బాగాలేకనే పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపిస్తున్నారన్నారు. కలెక్టర్ ప్రభుత్వ పాఠశాల గేట్ వద్దకు వచ్చి తమ పిల్లలకు సీటు కావాలని అడగాలని, కర్నూల్ జిల్లాలో గతంలో ఓ మంత్రి ప్రభుత్వ పాఠశాలలో సీటు కోసం లెటర్ ఇస్తే ఆ పాఠశాల హెచ్‌ఎం సీటు ఇవ్వకపోవడంతో అప్పుడు ఆ మంత్రి ఆ విద్యార్థిని కోసం ప్రభుత్వ బాలికల పాఠశాలను మంజూరు చేయించారని, అలాంటి పరిస్థితులు రావాలంటే మనం మన జాబ్ చార్జ్ ప్రకారంగా డ్యూటీ నిర్వర్తించినప్పుడే మనకు విలువ ఉంటుందని, గౌరవం కూడా వస్తుందన్నారు. కొన్ని గ్రామాల్లో టీచర్లను శత్రువులుగా చూస్తున్నారని, ప్రస్తుతం టీచర్లకు ప్రాధాన్యత తగ్గిపోయిందన్నారు. మన డ్యూటీని మనం సక్రమంగా చేయడం లేదన్నారు. టీచర్లను హెచ్‌ఎంలు, ఎంఈవోలు నిత్యం మానిటరింగ్ చేసినప్పుడే పాఠశాలలకు పాత రోజులు వస్తాయన్నారు. ఏఏ స్కూల్స్‌లో ఫర్నిచర్స్ ఎక్కువ ఉన్నాయో ఎంఈవో-2లు పరిశీలించి సర్టిఫికెట్స్ ఇవ్వాలని ఆదేశించారు. చాలా స్కూల్స్‌లో ఆర్వో వాటర్ ప్లాంట్‌లు చిన్న చిన్న కారణాల వలన పనిచేయడం లేదని, వాటిని సరఫరా చేసిన వాళ్లకు ఫోన్ చేస్తే సమస్య పరిష్కారం అవుతుందన్నారు. టీచర్ల సమస్యలను వారి వారి స్థాయిలో ఎంఈవోలు, హెచ్‌ఎంలు పరిష్కరించాలన్నారు. ప్రతి ఒక్కరు తమ జాబ్‌చార్ట్‌న ప్రకారంగా పనిచేయాలన్నారు. మనము కింద స్థాయి సిబ్బందిని బాగా చూసుకుంటే ఎలాంటి సమస్యలు రావాల న్నారు. ఆ విధంగా ప్రతి ఒక్కరు కింద స్థాయి సిబ్బందిని బాగా చూసుకోవాలని సూచించారు. వచ్చే విద్యా సంవత్సరంలో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లు వంద శాతం పూర్తి కావాలని, ఏ ప్రభు త్వ పాఠశాల నుంచి అయినా ఎక్కువ మంది విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలకు వెళ్ళితే ఆ పాఠశాల హెచ్‌ఎంపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎక్కడైన పిల్లలు రెండు, మూడు కిలో మీటర్లు దూరం వెళ్ళి చదుకోవాల్సిన పరిస్థితులు ంటే అలాంటి చోట ప్రభుత్వ స్కూల్స్ ఏర్పాటుకు ప్రతి పాదనలు పంపించాలని ఎంఈవో-1లను ఆదేశించారు. సింగిల్ టీచర్ ఉన్న స్కూల్లో టీచర్‌కు సెలవు ఇవ్వకుండా కొందరు ఎంఈవో-1లు ఇబ్బందులు పెడుతున్నారని, అలా ఇబ్బందులు పెట్టకుండా వారు సెలవు పెట్టినప్పుడు సిఆర్‌పిని పంపించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మీ అందరితో పనిచేయించుకోనే బాధ్యత నాదేనని, ఇంక్రిమెంట్లు మంజూరు, ఇతర విషయాల్లో ఎవ్వరైనా ఇబ్బందులు పడితే తన దృష్టికి తీసుకురావాలని కోరారు. అనంతరం సమగ్రశిక్ష సెక్టోరియల్స్, అసిస్టెంట్ సెక్టోరియల్స్ ఆర్జేడీని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏడి నాగరాజు, అనంతపురం డీవైఈవో శ్రీనివాసరావు, గుత్తి డీవైఈవో శ్రీదేవి, డిసిఈబి సెక్రెటరీ పురుషోత్తం బాబు, సూపరింటెండెంట్లు సరళ కుమారి, పావని రేఖ, ఎంఈవో-1, ఎంఈవో-2, హెచ్‌ఎంలు, ప్రిన్సిపాల్స్, సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఆర్జేడీ వై.రాఘవరెడ్డి

హాజరైన ఎంఈవోలు, హెచ్‌ఎంలు, ప్రిన్సిపాల్స్

కళ్యాణదుర్గం టిడిపిపై తమకు సంకేతాలు వచ్చాయి

- అమిలినేని యశ్వంత్ చౌదరి

- అట్టహాసంగా అమిలినేని సురేంద్రబాబు స్వగృహ శంకుస్థాపన మహోత్సవం

కళ్యాణదుర్గం, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం శాసనసభ స్థానానికి తెలుగుదేశం అభ్యర్థిగా అలిమినేని సురేంద్ర బాబుకు సంకేతాలు ఇవ్వడంతో బుధవారం కళ్యాణ దుర్గం పట్టణ సమీపంలోని శెట్టూరు రోడ్డులో స్వగృహ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్ర మాన్ని అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సార్ ఇన్‌ఫ్రా డెవలపర్స్ అధినేత అమిలినేని సురేంద్రబాబు తనయుడు యశ్వంత్ చౌదరి, నిక్షిత దంపతులు ప్రత్యేకంగా వేద పండితుల మంత్రోచ్చారణ మధ్య స్వగృహ నిర్మాణం ప్రాంతంలో యాగం నిర్వహించారు. అభిమాన అభిమానుల ఆనందోత్సవాల మధ్య భక్తి శ్రద్ధలతో యాగం నిర్వహించి పూర్ణాహుతి అనంతరం శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో అలిమినేని యశ్వంత్ చౌదరి సమీప బంధు వులతోపాటు కళ్యాణదుర్గం ప్రాంతానికి చెందిన పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. టిడిపి అధినేత చంద్రబాబునాయుడు నాయకత్వం వర్ధిల్లాలి, సురేంద్రబాబు జిందాబాద్ తెలుగుదేశం పార్టీ జిందాబాద్.. అంటూ టిడిపి కార్యకర్తలు నినాదాలు చేయడం కూడా కనిపించింది. సందడి సందడిగా జరిగిన ఈ కార్యక్రమానికి తరలివచ్చిన టిడిపి కార్యకర్తలకు అభిమానులకు నిర్వహకులు అన్నదానాన్ని కూడా నిర్వహి ంచారు. ఈ సందర్భంగా అమిలి నేని సురేం ద్రబాబు తనయుడు యశ్వంత్ చౌదరి మీడియాతో మాట్లా డు తూ.. తమ తండ్రి అమిలినేని సురేంద్రబాబుకు టిడిపి అధినేత చంద్రబాబునాయుడు కళ్యాణదుర్గం నియోజకవర్గం నుంచి పోటీ చేయాల్సిందిగా సంకేతాలు ఇవ్వడంతోపాటు ఏర్పాట్లను తీసుకోవాలని సూచించిన నేపథ్యంలో క్యాంపు కార్యాలయం స్వగృహ నిర్మాణానికి భూమి పూజ నిర్వహించినట్లు తెలిపా రు. అభ్యర్థిత్వాన్ని ప్రకటించిన అనంతరం తదుపరి అంవాల ను వివరి స్తామని తెలిపారు. కళ్యాణదుర్గం నియోజకవర్గ కేంద్రంలో జరిగిన ఈ కార్యక్రమం ఆ ప్రాంత రాజకీయ నాయకుల్లో ప్రజల్లో చర్చనీయాంశంగా మారింది.

విలేఖరులతో మాట్లాడుతున్న యశ్వంత్ చౌదరి

కళ్యాణదుర్గంలో సురేంద్రబాబు స్వగృహ శంఖుస్థాపన చేస్తున్న దృశ్యం

సేవే లక్ష్యంగా ముందుకు సాగాలి

శ్రీసత్యసాయి జిల్లా, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త ప్రతినిధి:

సేవే లక్ష్యంగా వాలంటీర్లు ముందుకుసాగాలని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు పిలుపునిచ్చారు. గురువారం స్థానిక కలెక్టరే ట్‌లోని స్పందనసమావేశ మందిరంలో వరుసగా 4వ యేడాది వాలంటీర్ల అభినందన సభ ఏర్పాటు చేశారు. ఇందులో ఉమ్మడి జిల్లాల జడ్పిఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, ఎమ్మెల్సీ మంగమ్మ, పెనుకొండ జడ్పిటిసి శ్రీరాములు, పుట్టపర్తి ఎంపిపి రమణారెడ్డి, గ్రామ వార్డు సచివాలయాల నోడల్ ఆఫీసర్ శివారెడ్డి, సూర్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు తోడుగా ఉంటూ సహాయకారిగా వ్యవహ రిస్తున్న వాలంటీర్లకు ధన్యవాదాలు తెలియజేశారు. కరోనా సమయంలో వారి సేవలు అభినందనీయమని, పండుగైనా, సెలవురోజైనా కోడికూయక ముందే అవ్వతాత, అక్కచెల్లెమ్మలను పింఛన్ అందించడంతో పాటు వివిధ సంక్షేమ పథకాలు వర్తించేలా అందించిన సేవలు అద్వితీయమన్నారు. ప్రభుత్వం సేవా వజ్రను రూ.30 వేల నుండి రూ.45 వేలకు, సేవ రత్నను రూ.20 వేల నుండి రూ.30 వేలకు సేవా మిత్రను రూ.10 వేల నుండి రూ.15 వేలకు పెంచి ఇచ్చినట్లు తెలి యజేశారు. శ్రీసత్యసాయి జిల్లాలో 9343 మంది వాలంటీర్లకు సన్మాన కార్యక్ర మానికి ఎంపిక చేయడం జరిగిందని, తద్వారా సేవా వజ్రక్రింద 31 మందికి ఒక్కొక్కరికి రూ.45 వేలు చొప్పున, రూ.13,95,000, సేవా రత్న క్రింద 187 మందికి రూ.30 వేల చొప్పున రూ.56,10,000, సేవా మిత్ర క్రింద 9125 మందికి రూ.13,68,75,000లను అందించినట్లు తెలియ ఱజేశారు. మరో 10 రోజుల్లో ఆయా నియోజకవర్గాల యందు వాలం టీర్లకు ప్రజా ప్రతినిధుల సమక్షంలో సన్మాన కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత వాలంటీర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

వాలంటీర్లను సన్మానిస్తున్న దృశ్యం

ఉత్తమ ఫలితాలను సాధించేలా కృషి చేయండి - ఆర్‌జెడి ఎద్దుల రాఘవరెడ్డి

కొత్తచెరువు, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త

రానున్న 10వ తరగతి పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించేలా కృషి చేయాలని కడప రీజియన్ ఆర్‌జెడి ఎద్దుల రాఘవ రెడ్డి విద్యాశాఖ ఎంఇఒ లు, ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. గురువారం బుక్కపట న్ం డైట్ కళాశాల నందు ఎంఇఒలు 1,2, ప్రధానోపాధ్యాయులతో 10వ తరగతి పరీక్ష లపై సమీక్షా సమావేశంను డిఇఒ యు.మీనాక్షి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆర్.జె.రడి ఎద్దుల రాఘవ రెడ్డిని డిఇఒ, సమగ్రశిక్ష అధికారులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఎంఇఒలు, ఉపాధ్యాయులు ఘనంగా స్వాగతం పలికారు. మార్చిలో జరగబోయే 10వ తరగతి పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. రాష్ట్